మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 16-11-2025 | సంపుటి : 14 | సంచిక :160 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 16-11-2025 | Volume :14 | Issue:160 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## బెంగాల్, తమిళనాడు, కేరళలో కమలం వికాస పథకం



**నవంబర్ 15 (నమస్తే హైదరాబాద్) :** బీజేపీ తన బిహార్ విజయాలను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బలమైన ప్రభావం చూపడమే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధాని మోదీ ఇటీవల "బెంగాల్ నెక్స్ట్" అని ప్రకటించడం ఈ వ్యూహానికి ఊతమిచ్చింది. పార్టీ ఇప్పటికే ఈ రాష్ట్రాల్లో స్థానిక నాయకత్వంతో కలిసి ప్రజల్లోకి చొచ్చుకుపోయే ప్రణాళికలు రూపొందిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ తన పాత ప్రత్యర్థి తృణమూల్ కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు కసిగా సిద్ధమవుతోంది. స్థానిక సమస్యలపై దృష్టి సారించి, గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ సానుభూతిని పెంచేందుకు కార్యక్రమాలు చేపడుతోంది. మోదీ నాయకత్వంలో జరిగే భారీ ర్యాలీలు, సామాజిక మాధ్యమాల వినియోగం ద్వారా యువతను ఆకర్షించే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఈ రాష్ట్రంలో గత ఎన్నికల్లో సాధించిన ఊపును మరింత బలోపేతం చేయడమే బీజేపీ ధ్యేయం. తమిళనాడులో డీఎంకే, ఏఐఏడీఎంకేల ఆధిపత్యాన్ని సవాలు చేసేందుకు బీజేపీ వినూత్న వ్యూహాలు అనుసరిస్తోంది. స్థానిక సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రచారం నిర్వహిస్తూ, హిందుత్వ ఎజెండాతో

2లో

## బిహార్ ఎన్నికల్లో ఆర్జేడీ ఓటమి.. కాంగ్రెస్‌తో పొత్తే కొంపముంచిందా?

**నవంబర్ 15 (నమస్తే హైదరాబాద్) :** బిహార్ ఎన్నికల్లో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) ఓటమి వెనుక కాంగ్రెస్‌తో కుదిరిన బలహీనమైన పొత్తు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. గతంలో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఉన్న ఆర్జేడీ ఈసారి మూడో స్థానానికి పడిపోవడం ఆశ్చర్యం కలిగించింది. కాంగ్రెస్ బలహీనమైన స్థితి, సంస్థాగత లోపాలు మహాగఠ్‌బంధన్‌కు భారంగా

2లో



## కేటుగాళ్ల కొత్త ట్రాప్.

**హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే హైదరాబాద్) :** హైదరాబాద్ సీపీ సజ్జనార్ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తుంటే, కేటుగాళ్లు ఆయన పేరునే ఉపయోగించి మోసాలకు పాల్పడ్డారు. సజ్జనార్ పేరుతో ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్ సృష్టించి, ఆయన స్నేహితుడికి "తీవ్ర ఆపదలో ఉన్నాను, డబ్బులు పంపండి" అని మెసేజ్‌లు పంపారు. ఈ మోసాన్ని నిజమని నమ్మిన ఆ స్నేహితుడు రూ.20,000 పంపించి మోసపోయారు. ఈ ఘటన సైబర్ నేరాలపై మరింత అప్రమత్తంగా ఉండాలని గుర్తుచేస్తోంది. సజ్జనార్ ఈ విషయాన్ని ట్వీట్ చేస్తూ, ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఎవరైనా అధికారి లేదా ప్రముఖ వ్యక్తి పేరుతో డబ్బులు అడిగే మెసేజ్‌లను నమ్మవద్దని హెచ్చరించారు. అలాంటి సందేశాలు వచ్చిన వెంటనే వాటిని విశ్వసించకుండా, సంబంధిత వ్యక్తిని నేరుగా సంప్రదించి నిజానిజాలు తెలుసుకోవాలని సలహా ఇచ్చారు. సైబర్ నేరగాళ్లు కొత్త ఉపాయాలతో మోసాలకు పాల్పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ ఘటన సోషల్ మీడియా వేదికలపై పెరిగి పోతున్న సైబర్ మోసాలను ఎత్తిచూపు తోంది. ఫేక్ అకౌంట్లు, నకిలీ మెసేజ్‌లతో నేరగాళ్లు

2లో



## ఐబొమ్మతో... ₹ వందల కోట్లు



**హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే హైదరాబాద్) :** మొత్తానికి 'ఐ బొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో అతడ్ని నాంపల్లి కోర్టుకి తరలించారు. 2019 నుండి 'ఐ బొమ్మ' వెబ్‌సైట్‌లో పైరసీ చేసిన వీడియోలు అప్లోడ్ చేస్తున్నరవి.. ఇంతకాలం పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. పైరసీ ద్వారా కొన్నేళ్లుగా రూ.వందల కోట్లు సంపాదించినట్టు తెలుస్తోంది. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చిన రవిని కూకట్‌పల్లిలోని రెయిన్ విస్టా ఫ్లాట్‌లో ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కరీబియన్ దీవుల్లో ఉంటూ.. ఐ-బొమ్మ నిర్వహిస్తున్న ఇమ్మడి రవి స్వస్థలం విశాఖగా పోలీసుల విచారణలో వెల్లడైంది.తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫిర్యాదు మేరకు ఐ బొమ్మతోపాటు, 65 పైరసీ వెబ్సైట్ లపై కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు.. దర్యాప్తు ప్రారంభించారు.
ఇప్పటికే ఈ కేసులో ఐదుగురు కీలక నిందితులను హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నన్ను పట్టుకోలేరంటూ గతంలో పోలీసులకే సవాలు విసరాడు రవి. ఈ నేపథ్యంలో రవిని ఈరోజు ఉదయం సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రవి నుంచి సేకరించిన వివరాలతో రవి ఏజెంట్ల నెట్వర్క్‌తోపాటు హ్యాండ్లర్ల నెట్వర్క్ పై కూడా సీసీఎస్ పోలీసులు కూపీ లాగుతున్నారు.

## ఎర్రవల్లి ఫాంహౌస్‌కు కేటీఆర్.. ఏం చర్చించారంటే..



**హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే హైదరాబాద్) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో ఓటమి తర్వాత మొదటిసారిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిశారు. కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ కు వెళ్లిన కేటీఆర్.. తమ పార్టీ అధినేతతో భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ ఓటమి.. తదనంతర పరిణామాలపై కేసీఆర్ ఆరా తీసినట్లు తెలు స్తోంది. భవిష్యత్ కార్యచరణపైనా సమాలోచనలు చేసినట్లు సమాచారం. మరోవైపు జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ కార్యకర్తలతో కేటీఆర్ సమావేశం కానున్నారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్ వేదికగా కార్యకర్తలతో భేటీ కానున్నారు. ఓటమి నేపథ్యంలో జూబ్లీహిల్స్ క్యాడ ర్ తో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు కేటీఆర్. అయితే, పరాజయం తర్వాత జూబ్లీహిల్స్ కార్యకర్తలు నిరాశతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో వారితో సమావేశం నిర్వహించాలని కేటీఆర్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. అలాగే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలను ఉత్తేజపరచడం, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఈ పర్యటన చేయనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మరింతగా పోరాటం చేయ నున్నట్లు తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్ లో ఘన విజయం

### రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

**హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే హైదరాబాద్) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా, కీలక నేతలు దిల్లీ వెళ్లి ఆ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు. అటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కూడా సీఎం రేవంత్ రెడ్డి బృందం కలిసింది.
నవీన్‌యాదవ్‌ను అభినందించిన రాహుల్ గాంధీ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందంతో పాటు దిల్లీ వెళ్లిన జూబ్లీహిల్స్? ఎమ్మెల్యే నవీన్ ?యాదవ్? రాహుల్? గాంధీని మర్యాద పూర్వకం గా కలిశారు. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్‌ను రాహుల్‌కు రేవంత్ రెడ్డి పరిచయం చేశారు. ఉపఎన్ని కలో పార్టీ విజయంపై నేతలకు అభినందనలు తెలిపిన రాహుల్ నవీన్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కష్టపడిన





ప్రతిఒక్కరిని ఆయన అభినందించినారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు కష్టపడిన విధానాన్ని రాహుల్?కు సీఎం రేవంత్ వివరించినట్లు తెలుస్తోంది. అనంతరం వారు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్?, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్?? తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితు లపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. జూబ్లీహిల్స్? ఉపఎన్నికల్లో విజయానికి కష్టపడిన నాయకులను రాహుల్ గాంధీ అభినందించారు. కాంగ్రెస్ నెక్స్ట్ టార్గెట్ స్థానిక ఎన్నికలు : జూబ్లీహిల్స్? ఉపఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ నెక్స్? టార్గెట్? స్థానిక సంస్థల ఎన్నికలపై పెట్టినట్లుగా తెలుస్తోంది. ఈ ఉత్సాహంతోనే రాబోవు స్థానిక ఎన్నికల్లో ముందుకు పోవాలని ఆ పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సూచించిన విషయం విధితమే. జూబ్లీహిల్స్? ఉపఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా భావించాయి.

## కర్రతో ఎంఈఓపై దాడి చేసిన స్కూల్ టీచర్

విద్యా వ్యవస్థలో క్రమశిక్షణ, పర్యవేక్షణ అనేది చాలా ముఖ్యం. ఇవి రెండు లేకపోతే.. విద్యార్థుల భవితవ్యం కూడా ప్రశ్నార్థకంగా మారుంది. అయితే ఈ రెండు ఎంత ముఖ్యమో తెలియజేసే ఒక కలవరపరిచే సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలంలో జరిగింది. మండల విద్యాధికారి గా వ్యవహరించే వ్యక్తి.. ఆ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ అధికారం కలిగి ఉంటారు. పాఠశాలల నిర్వహణ, బోధనా నాణ్యత, ఉపాధ్యాయుల హాజరు, ప్రభుత్వం



నిర్దేశించిన విద్యా ప్రమాణాల అమలు వంటి కీలక బాధ్యతలను ఆయన

2లో

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌పై సైబర్ దాడి..



**హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసి సంచలనం సృష్టించారు. ఈ ఘటనలో వెబ్‌సైట్‌లోని ఆర్డర్ కాపీలను డౌన్‌లోడ్ చేసే ప్రక్రియలో అంతరాయం ఏర్పడింది. హ్యాకర్లు వెబ్‌సైట్‌ను తమ నియంత్రణలోకి తీసుకుని, అక్కడ ఒక బెట్టింగ్ సైట్‌ను ప్రత్యక్షం చేశారు. ఈ అనూహ్య పరిణామంతో సిబ్బంది షాక్‌కు గురై, వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు.
వెబ్‌సైట్‌పై జరిగిన ఈ సైబర్ దాడి గురించి హైకోర్టు రిజిస్ట్రార్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనను అత్యంత సీరియస్‌గా తీసుకున్న హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు

2లో



# బెంగాల్, తమిళనాడు, కేరళలో కమలం వికాస పథకం

పాటు అభివృద్ధి అంశాలను ముందుకు తెస్తోంది. యువ నాయకులను, మహిళలను పార్టీలోకి ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టింది. ఈ ప్రాంతంలో గతంలో లభించిన స్వల్ప విజయాలను ఈసారి పెద్ద ఎత్తున విస్తరించాలని భావిస్తోంది.
కేరళలో యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌ల ద్వైపాక్షిక పోటీని త్రిముఖ పోరుగా మార్చేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. రాష్ట్రంలో హిందూ, క్రైస్తవ సముదాయాలను ఆకర్షించేందుకు సమతూక విధానం అనుసరిస్తూ, స్థానిక సమస్యలపై దృష్టి పెడుతోంది. కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రజలకు సమర్థవంతంగా చేర్చడం ద్వారా విశ్వసనీయతను పెంచుకునే ప్రయత్నంలో ఉంది. ఈ మూడు రాష్ట్రాల్లోనూ బీజేపీ విజయం సాధిస్తే, దేశ రాజకీయ చిత్రపటంలో కమలం మరింత బలపడనుంది.

# బిహార్ ఎన్నికల్లో ఆర్జేడీ ఓటమి.. కాంగ్రెస్‌తో పొత్తే కొంపముంచిందా?

మారాయి. స్థానిక నాయకత్వం లేకపోవడం, ఓటర్లను ఆకర్షించే వ్యూహం లేకపోవడం కూడా ఓటమికి దారితీసింది.
మహాగఠ్‌బంధన్ ప్రచారంలో స్థానిక సమస్యలను పట్టించుకోకుండా, ఓట్ చోరీ ఆరోపణలపై ఎక్కువ దృష్టి పెట్టడం కూడా విఫలమైన వ్యూహంగా చెప్పవచ్చు. ఉపాధి, అభివృద్ధి, గ్రామీణ సమస్యలపై స్పష్టమైన హామీలు ఇవ్వడంలో ఆర్జేడీ విఫలమైందని విమర్శలు వచ్చాయి. ఓట్ చోరీపై ఆరోపణలు ఓటర్లను ఆకర్షించడంలో పెద్దగా సహాయపడలేదు. ఈ నేపథ్యంలో, ప్రతిపక్ష ఐక్యత కనిపించినా, ఓటర్ల మనసు గెలవడంలో విఫలమైంది.ఆర్జేడీ సంప్రదాయ ఓటు బ్యాంకును ఎక్కువగా నమ్ముకోవడం కూడా ఈ ఎన్నికల్లో వెనుకబాటుకు కారణమైంది. యాదవులు, ముస్లింలతో పాటు ఇతర వర్గాల ఓట్లను గతంలో ఆకర్షించిన ఆర్జేడీ, ఈసారి కొత్త ఓటర్లను జోడించుకోవడంలో విఫలమైంది. యువ ఓటర్లు, మహిళలు వంటి కీలక వర్గాలను ఆకర్షించే కార్యక్రమాలు లేకపోవడం గమనార్హం. ఈ లోటుపాట్లు ఆర్జేడీని బలహీనపరిచాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ ఓటమి ఆర్జేడీకి ఒక గుణపాఠంగా మారనుంది. భవిష్యత్తులో స్థానిక సమస్యలపై దృష్టి పెట్టడం, బలమైన సంస్థాగత నిర్మాణం, కొత్త ఓటర్లను ఆకర్షించే వ్యూహాలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. కాంగ్రెస్‌తో పొత్తు విషయంలో కూడా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికల ఫలితాలు ఆర్జేడీకి తమ బలహీనతలను సమీక్షించుకునే అవకాశాన్ని ఇస్తాయని ఆశిస్తున్నారు.

# కేటుగాళ్ల కొత్త ట్రాప్.

సామాన్యులను సులభంగా లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇలాంటి మోసాలకు గురికాకుండా ఉండాలంటే, ఆన్‌లైన్‌లో వచ్చే ఏ సందేశాన్నైనా జాగ్రత్తగా పరిశీలించాలి. ప్రతి ఒక్కరూ డిజిటల్ భద్రతపై అవగాహన పెంచుకోవడం ఇప్పుడు అత్యవసరం.సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసు శాఖ కూడా అనేక చర్యలు చేపడుతోంది. అయినప్పటికీ, ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను పూర్తిగా నియంత్రించడం కష్టం. అందుకే, ఏదైనా అనుమానాస్పద మెసేజ్ లేదా కాల్ వస్తే వెంటనే సైబర్ క్రైమ్ విభాగానికి సమాచారం అందించాలని సజ్జనార్ కోరారు. డిజిటల్ యుగంలో అప్రమత్తతే అసలైన రక్షణ అని ఈ ఘటన మరోసారి నిరూపిస్తోంది.

## కర్రతో ఎంఈఓపై దాడి చేసిన స్కూల్ టీచర్

నిర్వర్తిస్తారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా.. విధులను సక్రమంగా నిర్వహించేలా చూడటం వీరి ప్రధాన విధి. తాజాగా ఇల్లెందు మండలంలో సుభాష్‌నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న మండల విద్యాధికారి ఉమాశంకర్పై అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు శంకర్ దాడి చేశాడు. రిజిస్టర్‌లో నిబంధనలకు విరుద్ధంగా మధ్యాహ్నం వేయాల్సిన సంతకాన్ని ఉదయాన్నే వేయడం (ఫార్వార్డ్ సిగ్నేచర్) విద్యాధికారి ఉమాశంకర్ గమనించారు. ఈ క్రమశిక్షణారాహిత్యంపై ఆయన సదరు ఉపాధ్యాయుడిని ప్రశ్నించారు.విద్యాధికారి అభ్యంతరంపై ఆగ్రహించిన ఉపాధ్యాయుడు శంకర్.. వెంటనే అదుపు తప్పి అధికారిపై దాడికి దిగాడు. అసభ్య పదజాలంతో దూషిస్తూ, కర్రతో దాడి చేయడంతో ఎంఈఓ ఉమాశంకర్ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనతో ఆ ప్రాంతంలోని ఉపాధ్యాయులు వెంటనే స్పందించి దాడిని అడ్డుకున్నారు. గాయపడిన విద్యాధికారిని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ఈ దాడిపై ఎంఈఓ ఉమాశంకర్ స్థానిక పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అంతేకాకుండా.. ఈ ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఈఓ జిల్లా విద్యాధికారికి (%ణజూ%) కూడా ఫిర్యాదు చేశారు. ఒక పర్యవేక్షక అధికారి తన విధుల్లో భాగంగా క్రమశిక్షణను పాటించాలని కోరినందుకు ఒక ఉపాధ్యాయుడు ఇలా దాడికి పాల్పడటం విద్యా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌పై సైబర్ దాడి..

చేసి దర్యాప్తు ప్రారంభించారు. హ్యాకర్లు ఎవరు, వారి ఉద్దేశం ఏమిటనే విషయాలను లోతుగా పరిశీలిస్తున్నారు. సైబర్ నేర విభాగం ఈ దాడి వెనుక ఉన్న సాంకేతికతను కూడా విశ్లేషిస్తోంది.ఈ హ్యాకింగ్ ఘటన హైకోర్టు వెబ్‌సైట్ భద్రతపై పలు ప్రశ్నలను లేవనెత్తింది. న్యాయ వ్యవస్థకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం ఉండే వెబ్‌సైట్‌పై ఇలాంటి దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఘటనతో సైబర్ భద్రతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం స్పష్టమైంది. అధికారులు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకునే దిశగా చర్చలు జరుపుతున్నారు.పోలీసులు హ్యాకర్లను పట్టుకునేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లు ఉపయోగించిన టెక్నాలజీ, వారి లొకేషన్‌ను గుర్తించేందుకు సాంకేతిక నిపుణుల సహాయం తీసుకుంటున్నారు. ఈ ఘటన ప్రజల్లో కూడా సైబర్ భద్రతపై అవగాహన పెంచేందుకు ఒక హెచ్చరికగా నిలిచింది. త్వరలోనే హ్యాకర్లను అదుపులోకి తీసుకుని, వెబ్‌సైట్‌ను పూర్తిగా సురక్షితం చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.

# పీర్జాదిగూడ ప్రగతికి నమూనా..!

### - పరిశోధన విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి







**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్రంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతికి నమూనా అని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం భౌగోళిక శాస్త్ర విభాగం, ఐసీఎస్ఎస్ఆర్ సౌజన్యంతో దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన సుమారు 30 మంది (దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన) పరిశోధన విద్యార్థులు, వివిధ యూనివర్సిటీల అధ్యాపకులు, ఉద్యోగులు శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పరిశోధన విద్యార్థులతో జరిగిన "స్టూడెంట్స్ విత్ మేయర్" ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా పార్కులు, తడి, పొడి చెత్త సేకరణ, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పార్కు, వైకుంటధామం, కోవిడ్ సెంటర్ నిర్వహణ, వార్డు ఆఫీసర్స్ వ్యవస్థ, సెట్విన్ బ్రాంచ్ ఏర్పాటు, విద్యావాలంటీర్ల నియామకంతో పాటు ప్రజల భాగస్వామ్యం తో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు, వాటి వలన ప్రజలకు కలుగుతున్న మేలును మాజీ మేయర్ దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పరిశోధన విద్యార్థులకు వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మాజీ మేయర్ సమాధానాలు చెప్పారు. ప్రజలకు సేవ చేయాలనే తమ సంకల్పం ఉంటే ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేయొచ్చన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధి పనులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వైకుంతదామంను వీక్షించి, అందులో ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన విద్యార్థుల పీల్డ్ విజిట్, ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ఉషా, డా. సుదర్శన్, వివిధ రాష్టాలకు/విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# రామంతపూర్ ఆర్టీసీ కాలనీ నుండి కోటి బస్సు సర్వీస్ పునరుద్ధరణ: కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు







**ఉప్పల్, నవంబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ ఆర్టీసీ కాలనీ నుండి కోటీకి బస్సు సర్వీసును శనివారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రారంభించారు.గత కొంతకాలంగా ఈ మార్గంలో బస్సు రాకపోకలు నిలిచిపోవడం వల్ల ప్రాంత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగానే కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు వెంటనే ఉన్నతాధికారులతో చర్చించి శనివారం నుండి బస్సు సర్వీసులను తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు.ప్రతిరోజు రామంతపూర్ నుండి కోటీ వరకు మొత్తం 12 ట్రిప్పులు నడపనున్నట్టు కార్పొరేటర్ తెలిపారు.
బస్సు సర్వీస్ పునరుద్ధరణపై రామంతపూర్ వాసులు, కాలనీ నివాసితులు కార్పొరేటర్ శ్రీవాణి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పసుల ప్రభాకర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, ఎం. సురేష్, డి. మురళి, తమ్మల రవి, చంద్రశేఖర్, దయాకర్ రెడ్డి, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి మరింత కృషి : మందముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ నవంబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ శనివారం కలిసి మల్లాపూర్ డివిజన్ లోని పలు సమస్యలపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా మల్లాపూర్ డివిజన్ లోని సమస్యలకోసం మరియు డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మల్లాపూర్ సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధుల కేటాయించే కేటాయింపుకు తన వంతు కృషి చేసి పనులు పూర్తి చేయనున్నట్లు ఆయన నెమలి అనిల్ కుమార్ కు హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఈ నెల 28వ తేదీ నుండి అమ్మవారి చీరల బహిరంగ వేలం: ఆలయ ఈవో పెద్ది గారి శ్రీకాంత్

### - 5 శుక్రవారాలు ఆలయ ప్రాంగణంలో వేలం జరుగుతుంది

**ఉప్పల్, నవంబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని వెలుగు గుట్ట శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం లో ఈ నెల 28వ తేదీ నుండి డిసెంబర్ 26వ తేదీ వరకు ప్రతి శుక్రవారం అమ్మవారి చీరల బహిరంగ వేలం వేయనున్నట్లు దేవాలయం కార్య నిర్వహణ అధికారి పెద్ది గారి శ్రీకాంత్ ఒక ప్రకటన లో తెలిపారు. శ్రీ దుర్గాదేవి అమ్మవారికి అలంకరించి తీసినవి మరియు కానుకలుగా వచ్చిన చీరెలను వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల28 వ తేదీ శుక్రవారం, డిసెంబర్ నెల 5 వ తేదీ శుక్రవారం,
12 వ తేదీ శుక్రవారం, 19 వ తేదీ శుక్రవారం
26 వ తేదీ శుక్రవారం (5 శుక్రవారం వారాలు)
ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ద్వారా దేవస్థాన ప్రాంగణములో విక్రయించుటకై నిర్ణయించినట్లు ఈవో పెద్ది గారి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొని దేవాలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వేలం షరతులు వేలం సమయమందు చదివి వినిపించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం శ్రీకాంత్ పెద్దిగారి ఆలయ కార్యనిర్వహణాధికారి ఫోన్ నెంబర్ 9912490641లో సంప్రదించాలన్నారు.



# ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్, నవంబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ డివిజన్ న్యూ విజయపురి కాలనీ లో రూ.కోటి 83 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.ఇదే కాకుండా ఇటీవల కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం న్యూ విజయపురి కాలనీలో డ్రైనేజీ నిర్మాణం, కొత్త మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు పనులు సైతం ప్రారంభం అయ్యాయి. ఈ పనులను పరమేశ్వర్ రెడ్డి పరిశీలించి ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను, మంచి నీటి పైపు లైన్ల నిర్మాణాలను చేస్తున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో తెల్కల మోహన్ రెడ్డి,న్యూ విజయ్ పూరి కాలనీ అధ్యక్షులు లేల్లాల వెంకటేష్,పబ్బు నర్సింహా, లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,పి వి పాపయ్య, పెద్దోళ్ల నాగి రెడ్డి, రాసా శంకరయ్య, శియావన్నరాయణ, పూస సత్తయ్య, భాస్కర్, దానయ్య, కురమా నర్సింహా, సి ఎహెచ్ వెంకటేశ్వర్ రావు,అలుగుల అనీల్ కుమార్,కాటేపల్లి విజయ్ కుమార్,ఈగ రాజేష్, కుశంగళ సతీష్,కాసోజు సతీష్,సి ఎహెచ్ పద్మ , సుమిత్ర , సావిత్రి , అండాలు తదితరులు పాల్గొన్నారు.

# బిర్సా ముండా స్ఫూర్తితో ప్రధానమంత్రి మోడీ కీలక నిర్ణయాలు

**– చిల్కానగర్ డివిజన్ బిజెపి మాజీ అధ్యక్షులు గోనే శ్రీకాంత్**





**ఉప్పల్, నవంబర్ 15 ( నమస్తే హైదరాబాద్):** భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి పురస్కరించుకుని బిజెపి చిల్కానగర్ డివిజన్ శాఖ అధ్యక్షులు డప్పు దత్తసాయి ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ వలసపాలకుల గుండెల్లో వణుకు పుట్టించిన మహా తిరుగుబాటు నాయకుడు భగవాన్ బిర్సా ముండా తెల్లదొరలపై జగల్ తుఫానులా అగ్నిజ్వాల తిరగబడిన ఆ గిరిజన సింహం చరిత్ర కేవలం గతం కాదన్నారు. అది గిరిజన ప్రజల గౌరవానికి, ఆత్మగౌరవాన్నీకి అంచెలంచెల సంకల్పం 15వ శతాబ్దంలో "జల్ – జగల్ – జీమీన్" కోసం ఆయన చేసిన మహా తిరుగుబాటు తరతరాలుగా దోపిడీ గురైన గిరిజన సమాజాన్ని ఏకం చేసి ఈపుణ్య భూమి మీద వారి హక్కులను బలంగా చాటి చెప్పారు బిర్సా ముండా వారి అసంపూర్తిగా వదిలివెళ్లిన ఆ ఆత్మగౌరవ యాత్రను కొనసాగిస్తూ గిరిజన సమాజాన్ని దేశ మూల స్తంభంగా నిలబెట్టే సంకల్పాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను దేశం గుర్తుఉంచేలా చేస్తుందిని నవంబర్ 15 ను జన్ జాతీయ గౌరవ దినోత్సవంగా ప్రకటించిందని, గిరిజనుల కళలు, సంస్కృతిని ప్రపంచాన్నికి తెలిసేలా ట్రైబల్ మ్యూజియాలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. సాబ్ కా సాత్ సాబ్ కా వికాస్ మంత్రంతో ఏకల్వయ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేశారని చెప్పారు. గిరిజనుల అభివృద్ధికోసం విద్య, ఉపాధి, వైద్యం అందిస్తూ.. సాధికారత కల్పిస్తుంది. అత్యంత ముఖ్యంగా దేశ చరిత్రలో తొలిసారిగా ఒక గిరిజన బిడ్డను ద్రౌపది ముర్ము ని అత్యున్నత పదవి అయినా రాష్ట్రపతిగా నియమించి గిరిజన సమాజంపై తమకు ఉన్న చారిత్రక నిబద్ధతను బిజెపి నిరూపించుకుందన్నారు.. భగవన్ బిర్సా ముండా స్ఫూర్తిని కొనసాగిస్తూ.. ప్రధాని మోదీ నాయకత్వంలో గిరిజనుల భాగస్వామ్యం, అభివృద్ధితో వికసిత్ భారత్ నిర్మించే దిశగా బిజెపి బలమైన అడుగులు వేస్తుందని గోనె శ్రీకాంత్ అన్నారు.ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, వైద్యుల వీరారెడ్డి, మడిపడిగే శ్రీనివాస్, పెరుమాళ్ శివ కుమార్, కావాలి నర్సింహ్మా, పిట్ల శ్రీనివాస్, సీకూరి కృష్ణ ముదిరాజ్, పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్, సంజీవరెడ్డి, చిన్నబోయిన అనిల్, అడెపు భాను, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 28న సూర్యాపేటలో గీతన్నల రణభేరి

**వేలాదిమంది గీత కార్మికులు తరలిరావాలి**

**కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ పిలుపు**



**కాజీపేట నంబర్ 15 (నమస్తే హైదరాబాద్)** కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల సందర్భంగా నవంబర్ 28వ తేదీన సూర్యాపేటలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం వి రమణ పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లా మడికొండ గ్రామంలో శనివారం జరిగిన జిల్లా 2 వ మహాసభ జిల్లా అధ్యక్షులు గౌని సాంబయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్షులు రమణ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు, అనంతరం భారీ బైక్ ర్యాలీ కాజీపేట చౌరస్తా నుండి మడికొండ సభా ప్రాంగణం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ బహిరంగ సభ అనంతరం 29,30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం. ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాం. సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా లాంటి కొన్ని హక్కులు సాధించుకున్నాము. మరెన్నో సాధించుకోవాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపే లేదు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టలేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో గీత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. సూర్యాపేటలో జరిగే రాష్ట్ర సభకు జిల్లా నుండి పదివేల మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్టు ఛైర్మన్ తాళ్ళపల్లి రామస్వామి గౌడ్, సామాజిక వేత్త చిలివేరు సమ్మి గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, కోతి సాంబరాజు, బండి రంజిత్, మోడెం రాజేందర్ , గడ్డం యాదగిరి గౌడ్ , మోటపోతుల రాజు, జనగాని సాయి కుమార్, చింత మధు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



# డా. అందెశ్రీ గారికి ధర్మసాగర్‌లో ఘన నివాళి



**నమస్తే హైదరాబాద్ నవంబర్ 15** హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా కవి, తెలంగాణ స్వరాష్ట్ర గీత రచయిత డా. అందెశ్రీ గారికి గ్రామ ప్రజలు ఘన నివాళులు అర్పించారు.

స్థానిక ప్రజలు, యువత, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటం వద్ద రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, కొవ్వొత్తులు వెలిగిస్తూ మహానుభావుని స్మరించారు. తెలంగాణ ఆత్మను ప్రతిధ్వనింపజేసిన ప్రజా కవికి గ్రామ ప్రజలు అందించిన గౌరవం హృదయాలను హత్తుకుంది. కార్యక్రమంలో కొలిపాక రవీందర్, రచయిత విముక్తి, మానుక సదానందం, ఏనుట్ల శివ, వేంగళ యాదగిరి ,యాట శ్రీనివాస్, మేడబోయిన పరుశరాములు,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం

**ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్న భూ కబ్జాదారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోండి : ఉమా మహేష్ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి**



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :**మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. దండు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి దామోదర్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమా మహేష్ %c% జి దామోదర్ రెడ్డి లు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 100 సంవత్సరాల వారోత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న, ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మరియు నవంబర్ 20 నాడు సిపిఐ పార్టీ ప్రచార జాత మేడిపల్లి చౌరస్తాలో సాయంత్రం 4,గం మీటింగ్ కు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మేడిపల్లి మండలంలో ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేస్తున్న కబ్జాదారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు తీసుకోవాలని అన్నారు. జంట కార్పొరేషన్ లో ఎక్కడ చూసిన పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాల్లో దర్శనమిస్తున్నాయని వీటిని కార్పొరేషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి జె లక్ష్మి, మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు సిహెచ్ మాధవి, నాగరాజు, కె ప్రమీల, కె.మహాలక్ష్మి, రమాతార, అనిత,ఎండి అన్వర్, భూతం ఐలయ్య, కొమురయ్య, బాపురాజు, డి.మధార్, రచ్చ శ్యామ్, కనకయ్య, బి నరేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి బలం ఉంటే అజారుద్దీన్‌కు టిక్కెట్ ఎందుకివ్వలేదని ప్రశ్న



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి పలు సర్వేల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ బలం కంటే నవీన్ యాదవ్ ప్రాబల్యం ఎక్కువని తేలిందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకే బలం ఉంటే అజారుద్దీన్‌కు తిరిగి టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.గతంలో మజ్లిస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన నవీన్ యాదవ్‌కు టిక్కెట్ ఇవ్వడం ద్వారా, మీకు గెలుస్తామనే విశ్వాసం లేదని స్పష్టమవుతోందని అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా బీజేపీకి చెందిన గణేశ్‌ను తీసుకువచ్చి టిక్కెట్ ఇచ్చారని, కానీ గద్దర్ కుమార్తెకు మాత్రం టిక్కెట్ ఇవ్వలేదని విమర్శించారు. సొంత పార్టీలో ఉన్నవారిని విస్మరిస్తూ బీజేపీ, మజ్లిస్ పార్టీల నుంచి వచ్చిన వారికి టిక్కెట్ ఇచ్చారని ఆరోపించారు.జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి గెలవలేదని, నవీన్ యాదవ్ గెలిచారని ఆయన అన్నారు. తాను అమలు చేసిన పథకాల వల్లే గెలిచానని రేవంత్ రెడ్డి భావిస్తే అది పొరపాటు అని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉందని, గెలుపోటములు సహజమని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాను కూడా బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి కొడంగల్‌లో ఓడిపోయారని, ఆయన గతంలో ఎంపీగా గెలిచిన మల్కాజ్‌గిరిలో ఎందరు కార్పొరేటర్లను గెలిపించారని ప్రశ్నించారు. ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై మజ్లిస్ ఓట్లతో పాటు బీజేపీ ఓట్లను బదిలీ చేసుకోవడం ద్వారా గెలిచారని ఆయన విమర్శించారు.

## తెలంగాణలో ఎముకలు కొరికే చలి



మొన్నటి వరకు వర్షాలతో ఇబ్బంది పడ్డ తెలంగాణ ప్రజలు ఇప్పుడు చలికి గజ గజ వణుకుతున్నారు. ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. నగర వాసులు కూడా చలి తీవ్రత పెరగడంతో ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే వాతావరణ శాఖ రాష్ట్రంలో మూడు రోజులు పాటు చలి తీవ్రత పెరుగుతుందని.. ఎల్లో ఆలర్ట్ జారీ చేసింది. ఈ క్రమంలో నేడు, రేపు చలి అధికంగా ఉంటుందని.. కనుక జనాలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఆ వివరాలు..

పెరిగిన చలి తీవ్రతతో తెలంగాణలోని పలు జిల్లాలు వణికిపోతున్నాయి. ఇక తాజాగా సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో తెలంగాణలోనే అత్యంత కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. కోహీర్‌లో అత్యల్పంగా 7.8 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. దీన్ని బట్టి రాష్ట్రంలో చలి తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈక్రమంలో సంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లో చలి తీవ్రత బాగా పెరిగింది. ఇక కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రతి ఏటా ఇక్కడ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఈసంవత్సరం కూడా గత కొన్ని రోజులుగా ఇక్కడ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. తాజాగా జిల్లాలోని లింగాపూర్ మండలంలో 8.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. అదేవిధంగా తిర్యాణి మండలంలో కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.

ఇక రాష్ట్రంలోని పలు జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వికారాబాద్ జిల్లాలోని మోమిన్‌పేటలో 8.7, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నంలో 8.8, మెదక్ జిల్లాలో ఉన్న శివ్వంపేటలో 9, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న రుద్రంగిలో 9.1, ఆదిలాబాద్ జిల్లా, బజార్‌హత్నూర్‌లో 9.3, కామారెడ్డి జిల్లా నిజామాబాద్ జిల్లాలోని నస్రూల్లాబాద్, సాలూరులో 9.4, సిద్దిపేట జిల్లాలో ఉన్న అక్బర్‌పేట-భూంపల్లి ప్రాంతంలో 9.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక మిగిలిన జిల్లాల్లో కూడా కనిష్ట ఉష్ణోగ్రతలే ఉన్నాయి. ఈ రెండు రోజులు అనగా శని, ఆదివారాల్లో కూడా రాష్ట్రంలోని పలు చోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. అలానే చలి తీవ్రత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

తెలంగాణలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు చలి తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ రెండు రోజుల క్రితమే హెచ్చరించింది.. యెల్లో అలర్ట్ జారీ చేసింది. అలానే ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత అధికంగా ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈసారి కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 3 నుంచి 5 డిగ్రీలకు పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలానే ఉదయం, రాత్రి సమయాల్లో దట్టమైన పొగమంచు ఏర్పడటం వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

# ఎర్రచందనం అక్రమ రవాణా చేశారో..



**నమస్తే హైదరాబాద** అమరావతి: వైసీపీ గత ప్రభుత్వంలో అటవీ సంపదనూ వదల్లేదని, లక్షలాది ఎర్రచందనం చెట్లను నరికేశారని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అమూల్యమైన అటవీ సంపదను భావితరాలకు అందించాలని.. అందుకే ఎర్రచందనం రక్షణకు సంకల్పం తీసుకుందామని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధంపై అటవీ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు ఉప ముఖ్యమంత్రి. ఈ సందర్భంగా అటవీ సంపద అక్రమ రవాణా నిరోధానికి డ్రోన్లతో పహారా కాస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక ప్రత్యేక టాస్క్ ఫోర్సుకు జీవం పోసినట్లు పవన్ తెలిపారు. ఎర్రచందనం ద్వారా వచ్చే ఆదాయంలో నిర్దేశిత శాతం వాటి వనాల అభివృద్ధి, సంరక్షణకు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు పోలీసు-అటవీ శాఖల సమన్వయం ప్రధానమని పవన్ కల్యాణ్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇంకా మాట్లాడుతూ.. 'ఎర్రచందనం ఆంధ్రప్రదేశ్ రాష్టానికి ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సంపద. పర్యావరణ పరంగానూ, ఆధ్యాత్మికంగానూ, ఆర్థికంగా నూ దీనికి ఉన్న ప్రాధాన్యం అపారమైంది. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలి. దాని విక్రయాల ద్వారా సమకూరే ఆదాయంలో కొంత భాగం ఎర్రచందనం విత్తనాలు జల్లడం, వనాల అభివృద్ధి, సంరక్షణకు కేటాయించే ఆలోచన చేస్తున్నాం. శేషాచలం అడవుల నుంచి ఒక్క ఎర్రచందనం దుంగా అక్రమంగా బయటకు వెళ్లకూడదు. అలా జరగాలంటే ఓ పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలి. వ్యవస్థలన్నీ సమన్వయంతో పని చేస్తే అక్రమార్కుల ఆటకట్టించడం అసాధ్యం కాదు. ఎర్రచందనం అక్రమ రవాణాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకున్న కింగ్ పిన్స్‌ను చట్టం ముందు నిలిపేందుకు ప్రత్యేక బృందాలను పోలీసు- అటవీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలి. చెట్లను నరకడానికి వస్తున్న కూలీలు, మేస్త్రీలు, సూపర్ వైజర్లు, గోదాము కీపర్లు వంటి కిందిస్థాయి వారిని గుర్తించాలి. వారికి అటవీ చట్టంపై అవగాహన కల్పించి ఇతర ఉపాధి మార్గాలు చూపించాల్సిన అవసరం ఉంది.

# గ్రామీణ వైద్యుల పై దాడులు ఆపాలి ..!

### ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిత్యం సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులపై దాడులు సరికావు
### గ్రామీణ వైద్యులపై దాడులు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తాం
### జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిత్యం సేవలందిస్తున్న గ్రామీణ వైద్యుల పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని ఆర్ఎంపి. పి ఎం పి జనగాం జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ ప్రభుత్వ%శీ%పై మండిపడ్డారు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్ లో దేవరుప్పుల మండల ఆర్ఎంపీ,పిఎంపీ మండల వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆర్ఎంపీ లపై జరుగుతున్న ఐఎంఏ దాడులకు నిరసనగా పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథి జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయాణ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆర్ ఎంపీ. పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను జారీ చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే గ్రామీణ వైద్యులకు గుర్తింపు శిక్షణ ఇవ్వకుండానే దాడులు చేయడం మొదలుపెట్టిందని మండిపడ్డారు . గ్రామీణ వైద్యులు రోగులకు ప్రాథమికంగా చికిత్స అందించి కాపాడుతారే తప్ప. వారికి హాని కలిగించారనే విషయాన్ని ప్రభుత్వ గుర్తుంచుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యాన్ని అందిస్తున్న తమపై ఎన్ఎంసి,ఐఎంసి,ఐఎంఏ దాడులు చేయడం సరికాదని,ఆర్ఎంపీ, పిఎంపి వ్యవస్థను లేకుండాచేయాలని చూస్తున్నందుకు నేను ఖండిస్తున్నానని,వాళ్ళేం చేసినా కూడా ఈ వ్యవస్తను రూపుమార్చడానికి ఏ ప్రభుత్వం వల్ల కాదని,ఈ వ్యవస్థ ఇప్పుడున్నది కాదని,బడి,గుడి లేని గ్రామం ఉంది కానీ ఆర్ఎంపీ లేని గ్రామం లేదని,గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపిలకు ట్రైనింగ్ లు ఇచ్చి సర్టిఫికెట్ లు వచ్చేటట్లు చేశారని,మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని,ఇప్పటికైనా సీఎమ్ రేవంత్ రెడ్డి ఆర్ఎంపిలను ఆదుకోవాలని,ఐఎంఏ,ఎన్ఏంసి వాళ్ళకు దమ్ము,ధైర్యం ఉంటే ప్రతీ గ్రామంలో ఒక ఎంబిబియస్ డాక్టర్ ను నియమిస్తే వేము ఊరుకుంటామని,అంతేగాని అల్పకులు ఆర్ఎంపీ లపై మీ ప్రతాపం కాదని,కాబట్టి గ్రామీణ వైద్యులపై ఐఎంఏ దాడులు వెంటనే ఆపాలని,లేనియెడల రాష్ట్రం మొత్తం నిరసన తెలిపి రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు.అనంతరం మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తా ప్రాంగణంలో ఉన్న డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలవేసి నివాళులర్పించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఆర్ఎంపీ, పిఎంపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్,మండల ప్రధాన కార్యదర్శి రఘు,నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి సతీష్, మండల ఉపాధ్యక్షులు శ్రీను,సుధాకర్,మండల ఆర్ఎంపీ, పిఎంపీ గ్రామీణ వైద్యులు ప్రభాకర్, వాసు, శ్రీశైలం,వెంకటయ్య,అశోక్, రాంచందర్,శ్రీహరి,సతీష్, శ్యామ్ ,రమేష్,తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ & మెగా ఈవెంట్ - 2025 లో
# ఉత్తమ ఆసుపత్రి అవార్డు పొందిన రాందేవ్ రావు హాస్పిటల్

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**సమాజానికి అంకితభావంతో సేవాభావంతో వైద్య సేవలు అందిస్తే గుర్తింపు స్వయంగా వచ్చి చేరుతుందని మరోసారి నిరూపించింది రాందేవ్‌రావు హాస్పిటల్ ఇష్టా మీడియా వారు నిర్వహించిన తెలంగాణ డాక్టర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ %-% 2025 లో ఈ ఆసుపత్రి గౌరవప్రదంగా ఉత్తమ ఆసుపత్రి అవార్డు (బెస్ట్ హాస్పిటల్ అవార్డ్) అందుకోవడం విశేషం

అదే వేడుకలో ఆసుపత్రిలో సేవలందిస్తున్న ఏడు మంది వైద్యులకు బెస్ట్ డాక్టర్ అవార్డులు ప్రదానం కావడం రాందేవ్‌రావు హాస్పిటల్‌కి మరొక గర్వకారణం

ఈ ప్రతిష్టాత్మక మెగా ఈవెంట్ మాయ లగ్జరీ కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 5 గంటల వరకు అత్యంత శోభాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడి లక్ష్మీనారాయణ (రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్), ఏటలా రాజేందర్ , సినీ నటుడు ప్రియదర్శన్ హాజరై అవార్డులు అందజేశారు.

అవార్డు అందుకున్న వైద్యులు, ఆర్ హెచ్ మెడికల్ డైరెక్టర్ డా. కె. కమలాకర్, గైనెకాలజీ హెచ్ ఓ డి డా. చాయాదేవి,సీనియర్ గైనకాలజిస్ట్ డా. ఎల్. ప్రమోదిని, సీఈఓ డా.ఎన్.యోబు,జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డా. ఎన్. రాజీవ్ వర్మ,మెడికల్ ఆఫీసర్ డా. ఏ. సత్యనారాయణ,మెడికల్ ఆఫీసర్ డా. పి. సున్నిత్ ఈ అవార్డులు అందుకోవడం పట్ల అందరు వైద్యులు తమ ఆనందాన్ని మరియు కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో లంగ్స్ ఆఫ్ కుకట్ పల్లి గా పేరుగాంచిన రాందేవ్‌రావు హాస్పిటల్, ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ విశ్వాసాన్ని




గెలుచుకుంది. ఈ విశ్వాసమే ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు హేతువు ఈ సందర్భంగా సీఈవో డా. ఎన్. యోబు మాట్లాడుతూ, ఇష్టామీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ, అవార్డు అందుకున్న ప్రతి వైద్యునికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం మరింత నిబద్ధతతో పనిచేస్తామని పేర్కొన్నారు.

# జల సంరక్షణే లక్ష్యం

### నీటి నిల్వపైనే ప్రభుత్వాల దృష్టి
### రానున్న ఏడాది లేబర్ బడ్జెట్‌లో అదే ప్రధానం
### వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ప్రతిపాదనలు




ఒంగోలు, నవంబరు 15 : ఉపాధి హామీ పథకాన్ని అటు కూలీలకు ప్రయోజనకరంగా, ఇటు గ్రామాల్లో సౌకర్యాల పెంపునకు పెద్దఎత్తున ఉపయోగిస్తున్నారు. ఆ పనుల్లో భాగంగా వచ్చే ఏడాది నీటి సంర క్షణకు పూర్తి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభు త్వాలు ఆదేశించాయి. ప్రధానంగా గ్రామాల వారీ ప్రస్తుతం ఉన్న నీటి వనరులు, వాటి ద్వారా లభ్యత, ఆ గ్రామంలో అవసరాలను లెక్కించి లోటును వర్షపు నీరు నిల్వ చేయ డం, లేదా భూమిలోకి ఇంకేలా చూసి భర్తీ చేసే పనులు చేపట్టాలన్న ఆదేశాలు ప్రభు త్వం నుంచి అందాయి. దీంతో ఆవైపు జిల్లాలో డ్వామా అధికారులు దృష్టి సారిం చారు. ఏటా అక్టోబరు నుంచి డిసెంబరు ఆఖరు వరకు తదుపరి ఏడాది గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనుల గుర్తింపు, అంచనాలు రూపొందించడం వంటి ప్రక్రియను డ్వామా సిబ్బంది చేస్తారు. అలా వచ్చే ఏడాదికి సంబంధించిన ప్రక్రియను ప్రస్తుతం ప్రారంభించారు. ఈ సమయంలోనే నీటి లెక్కలు తేల్చి తదనుగుణంగా వచ్చే ఏడాది పనులు ప్రతిపాదించాలని క్షేత్రస్థాయి సిబ్బందిని డ్వామా అధికారులు ఆదేశించారు. అలా గ్రామాల వారీ నీటి బడ్జెట్‌లను సిబ్బంది రూపొందించే పనిని ప్రారంభించారు.

వాటర్‌షెడ్ గ్రామాలే ప్రామాణికం

ప్రాథమికంగా ఇప్పటివరకు ఉన్న లెక్కల ద్వారా పరిశీలించి మెట్ట ప్రాంతాల్లోని అత్యధిక గ్రామాల్లో అవసరమైన నీటిలో కేవలం నాల్గో వంతు మాత్రమే అందుబాటులో ఉంటున్నట్లు అంచనా వేశారు. అందుకు వాటర్‌షెడ్ అమలు ఉన్న గ్రామాలను ప్రామాణికంగా తీసుకున్నారు. సగటున ఒక గ్రామం 500 హెక్టార్ల విస్తీర్ణంలో ఉండి వార్షిక సగటు వర్షపాతం 600 మి.మీ అను కుంటే.. ఆ గ్రామంలో ఏడాదికి వర్షం ద్వారా లభించే నీరు 300 హెక్టా మీటర్లుగా గుర్తించారు. అందులో 9శాతం భూగర్భ జలంగా మారుతుంది. మరో పదిశాతం భూమిలో తేమ, 41శాతం ఆవిరి లేదా చెట్లు గ్రహిస్తాయి. మరో 40శాతం మేర వాగులు, వంకలు, కాలువల ద్వారా పారి బయటకు వెళ్లిపోతోంది. ఆ ప్రకారం చూస్తే వర్షం ద్వారా లభించే 300 హెక్టా మీటర్ల నీటిలో కేవలం 32 హెక్టా మీటర్లు మాత్రమే అందుబాటులో ఉంటోంది. మిగిలిన 270 హెక్టా మీటర్లు బయటకు వెళ్లిపోవడం లేదా ఆవిరి, చెట్లు గ్రహించడంతో సరిపోతుంది. అయితే 500 హెక్టార్ల విస్తీర్ణంలో ఉండే గ్రామంలో మనుషులు, పశుసంపద, పంటలు, పండ్ల తోటలు, కూరగాయల సాగు ఇతరత్రా అవసరాలకు సుమారు 121.41 హెక్టామీటర్ల నీరు అవసరమని అంచనా. అలా నీటి లభ్యత 32 హెక్టా మీటర్లు అయితే అవసరం 121.41 హెక్టామీటరుగా ఉంది. అంటే అలాంటి గ్రామాల్లో 89.40హెక్టామీటర్ల కొరత ఉంటూ నిత్యం నీటి కోసం ఇక్కట్లు పడుతున్నారు.

జల సంరక్షణ పనులకు రూపకల్పన

జిల్లాలోని అత్యధిక గ్రామాల్లో తక్కువగానే నీరు ఉంటుండగా కొన్నింటిలో కొంత ఎక్కువ నీటి లభ్యతకు అవకాశం ఉంది. ఆ మేరకు ప్రాథమిక అంచనా వేసి తదనుగుణంగా గ్రామాల వారీ నీటి బడ్జెట్ రూపకల్పన చేయాలని డ్వామా ద్వారా నిర్ణయించారు. ప్రధానంగా ఈ బడ్జెట్‌లో ఆ గ్రామంలో మొత్తం విస్తీర్ణం, జనాభా, పశుసంపద, సగటు వర్షపాతం, ఉన్న నీటి వనరులు, వాటిలో నీరు ఎంత నిల్వ ఉండే అవకాశం ఉంటుంది తదితరాలు గుర్తిస్తారు. తదనుగుణంగా కొరతను అంచనా వేస్తారు. అనంతరం దానిని అధిగమించేందుకు చేపట్టాల్సిన పనులను గుర్తిస్తారు. ప్రధానంగా చెరువులు, చెక్‌డ్యాంలు, కాలువలు, వాగులలో పూడికతీత, గ్రామంలో ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు, పొలాల్లో పంట కుంటలు, ఏటవాలు ప్రాంతంలో కందకాల తవ్వకం వంటి జలసంరక్షణ పనులను ప్రతిపాదించనున్నారు. వచ్చే ఏడాది కూలీలకు పనులు కల్పించే లేబర్ బడ్జెట్ ప్రతిపాదనలను నీటి బడ్జెట్‌కు అనుగుణంగా గ్రామాలవారీ నిర్థిష్టంగా రూపొందించనున్నట్లు డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ తెలిపారు.

# శ్రీసిటీ ద్వారా ఉద్యోగాల సమృద్ధి



ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక విప్లవానికి బాటలు వేస్తూ, సీఐఐ సదస్సు ద్వారా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు సమకూరాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత 18 నెలల్లో రాష్ట్రంలో మొత్తం పెట్టుబడులు రూ.22 లక్షల కోట్లకు చేరినట్లు ఆయన వెల్లడించారు. ఈ పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాక, యువతకు ఉద్యోగావకాశాలను సృష్టిస్తున్నాయి. ఈ సందర్భంగా, శ్రీసిటీలో కొత్త యూనిట్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు.

శ్రీసిటీ పారిశ్రామిక కేంద్రంలో 12 కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు పలు కంపెనీలతో ఒప్పందాలు (%వీశీఖ%లు) కుదిరాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా 12,365 మందికి ప్రత్యక్ష ఉద్యోగావకాశాలు లభించనున్నాయని సీఎం తెలిపారు. ఈ ఒప్పందాలు రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి ఊతమిస్తాయని, అదే సమయంలో స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీసిటీని దేశంలోనే అత్యుత్తమ పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 2028 నాటికి శ్రీసిటీని అంతర్జాతీయ స్థాయి పారిశ్రామిక హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, అత్యాధునిక సౌకర్యాలు, సులభతర విధానాలు, పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలు కంపెనీలు తమ విస్తరణ ప్రణాళికలను వెల్లడించాయి, ఇది రాష్ట్రానికి అనుకూల వాతావరణాన్ని సూచిస్తుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో ఉత్పాదకతను పెంచడమే కాక, ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఈ పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాల సృష్టి ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రంగంలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. సీఐఐ సదస్సు వంటి వేదికలు పెట్టుబడిదారులకు రాష్ట్రంలోని అవకాశాలను పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. శ్రీసిటీ వంటి పారిశ్రామిక కేంద్రాలు యువతకు ఉపాధి కల్పించడంతో పాటు, రాష్ట్ర ఆదాయాన్ని గణనీయంగా పెంచుతున్నాయి. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దూసుకెళ్తుందని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.




**నమస్తే హైదరాబాద్ :** సూరత్: కులాల పేరుతో విషం చిమ్మిన పార్టీలను బీహార్ ప్రజలు తిప్పికొట్టారని, మహిళలు, యువత అనే కొత్త కలయిక బిహార్‌లో ఎన్డీయే విజయాన్ని సుస్థిరం చేసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. గుజరాత్‌లోని సూరత్‌లో శనివారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌పై పరోక్షంగా మోదీ విమర్శలు గుప్పించారు. వక్ఫ్ బోర్డు చట్టాన్ని చెత్తబుట్టలో పడేస్తామని ఒక నేత ప్రకటించారని, అయితే ప్రజలు వారి విభజన రాజకీయాలను పూర్తిగా తోసిపుచ్చారని చెప్పారు. శతాబ్ద కాలంలో ఎన్నికల పనితీరుపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ఎన్డీయే, మహాగఠ్‌బంధన్ మధ్య ఓట్ షేర్ తాడా కేవలం 10 శాతమేనని, అయితే చాలా కీలకమని అన్నారు. దానిని బట్టి సగటు బిహార్ ఓటరు అభివృద్ధికే పట్టం కట్టారనేది స్పష్టమవుతుందని వివరించారు. 'ఇవాళ ప్రపంచవ్యాప్తంగా బిహార్ పేరు వినిపిస్తోంది. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా బిహారీల ప్రతిభ కనపిస్తోంది. అభివృద్ధిలో సరికొత్త పుంతలు తొక్కాలని బిహార్ కోరుకుంటోంది. ప్రజాభిమతాన్నే ఎన్నికల ఫలితాలు ప్రతిబింబించాయి' అని ప్రధాని అన్నారు. రాబోయే కాలంలో బిహార్ రాజకీయ పునాదులను మహిళలు, యువత కలిసి పటిష్టం చేయనున్నాయని చెప్పారు.

బీహార్ ఎన్నికల్లో అధికార ఎన్డీయే 202 సీట్లతో ఘనవిజయం సాధించింది. కూటమిలోని బీజేపీ 89 సీట్లు గెలుచుకోగా, జేడీయూ 84, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) 10, హెచ్‌ఏఎం 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి. విపక్ష మహాకూటమిలోని ఆర్జేడీ 25 సీట్లకు పరిమితం కాగా, కాంగ్రెస్ 6 సీట్లు గెలుచుకుంది. సీపీఐఎంఎల్ 2, సీపీఎం 1, ఐఐపీ 1 సీటులో గెలుపొందాయి. సొంతంగా పోటీ చేసిన ఏఐఎంఐఎం-5, బీఎస్‌పీ-1 సీటు గెలుచుకున్నాయి.

# బీహార్ ఎన్నికల ఫలితాలు నమ్మశక్యంగా లేవన్న వేణుగోపాల్



**నమస్తే హైదరాబాద్ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితం నమ్మశక్యంగా లేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఫలితాలను విశ్లేషించి, సమీక్షిస్తామని తెలిపారు. అనంతరం చట్టపరంగా ముందుకు వెళతామని ఆయన స్పష్టం చేశారు. బీహార్ ఎన్నికల ఫలితాలపై ఇండియా కూటమి కలిసికట్టుగా చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఈ విషయమై ఇప్పటికే ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్‌ను సంప్రదించినట్లు తెలిపారు. బీహార్‌లో ఓటమి నేపథ్యంలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఖర్గే నివాసంలో సమావేశం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 19 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఈసారి 6 సీట్లకు పరిమితమైంది. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన మహాఘట్‌బంధన్ కేవలం 35 స్థానాలతో సరిపెట్టుకుంది. బీజేపీ-జేడీయూ నేతృత్వంలోని ఎన్డీయే 200కు పైగా స్థానాలు గెలుచుకుంది.

# విశాఖలో విజయవంతంగా ముగిసిన సీఐఐ భాగస్వామ్య సదస్సు



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో విశాఖ సాగర తీరం సరికొత్త చరిత్రను లిఖించింది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన 30వ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడుల సునామీని తీసుకొచ్చింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ఏకంగా రూ.13,25,716 కోట్ల విలువైన పెట్టుబడులపై ఒప్పందాలు కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 16,31,188 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. వాస్తవానికి ఈ సదస్సును రెండు రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం మొదట భావించింది. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది. అయితే, పారిశ్రామికవేత్తల నుంచి అనూహ్య స్పందన రావడంతో సదస్సును మరో రోజు పొడిగించాల్సి వచ్చింది. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థలు భారీగా తరలిరావడంతో అంచనాలను మించి ఏకంగా 30 శాతం అధికంగా, అంటే రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ప్రభుత్వ వర్గాల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. క్రమం తప్పకుండా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశాలు నిర్వహిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేశారు. దీనికి కొనసాగింపుగా, రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి స్వయంగా సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను సదస్సుకు ఆహ్వానించారు. ఈ కృషి ఫలించి భాగస్వామ్య సదస్సు రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ పెట్టుబడుల మేళాలో సింహభాగం ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే జరగడం విశేషం. మొత్తం 123 ఎంఓయూల ద్వారా రూ.7,63,210 కోట్ల పెట్టుబడులు సీఎం సమక్షంలోనే ఖరారయ్యాయి. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా ఇతర మంత్రులు కూడా తమ వంతు కృషి చేసి 490 ఎంఓయూల ద్వారా రూ.5,62,506 కోట్ల పెట్టుబడులను సాధించారు. సదస్సులో తొలి రోజు రూ.3.65 లక్షల కోట్లు, రెండో రోజు రూ.3.49 లక్షల కోట్లు, చివరి రోజు రూ.48,430 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి. ఈ సదస్సు ద్వారా మొత్తం 12 కీలక రంగాల్లోకి పెట్టుబడుల ప్రవాహం రానుంది. ఇందులో ఇంధన, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాలు అత్యధిక పెట్టుబడులను ఆకర్షించాయి. మొత్తం మీద, విశాఖ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వానికి లభించిన గొప్ప విజయంగా నిలుస్తోంది. ఈ ఒప్పందాలు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలిస్తే రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం మారడంతో పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఏపీని గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం




**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, సైబర్‌సెక్యూరిటీ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రపంచ ఆర్థిక వేదిక సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. విశాఖపట్నంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, భవిష్యత్ ప్రణాళికలను ఆయన వివరించారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "2070 నాటికి కర్బన ఉద్గార రహిత దేశంగా మారాలన్న భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరాలు రెట్టింపు కానున్న నేపథ్యంలో, పునరుత్పాదక ఇంధన వనరులపై ఆధారపడటం అత్యవసరం. మేము మార్పు కోసం వేచి చూడటం లేదు, మార్పును ముందుండి నడిపిస్తున్నాం. రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం అని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30 శాతం వాటాను ఏపీ నుంచే అందించాలని ధ్యేయంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు కావని, రాష్ట్ర విద్యుత్ భద్రతకు, ఆర్థిక ప్రగతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆయన వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి లోకేశ్ అన్నారు. "అక్టోబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కాలంలోనే భారతదేశంలో 369 మిలియన్లకు పైగా సైబర్ దాడులు నమోదయ్యాయి. 2033 నాటికి ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడుల వల్ల కలిగే నష్టం 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఇది అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ దాడులు కీలక మౌలిక సదుపాయాలకు, ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పుగా మారతాయి అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వేగంగా ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ వంటి కీలక రంగాలకు పటిష్టమైన సైబర్ భద్రత కల్పించడం అత్యంత ప్రాధాన్యతాంశమని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సవాలును అధిగమించడానికి మాకు ఒక గొప్ప అవకాశం ఉంది. రాష్ట్రంలోని విద్యార్థుల్లో 70 శాతం మంది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ కోర్సుల్లోనే ఉన్నారు. ఈ మానవ వనరులను సద్వినియోగం చేసుకొని, స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారుచేస్తాం. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల సైబర్ నిపుణుల కొరతను తీర్చడంలో మా వంతు పాత్ర పోషిస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చమురు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్‌సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకరించాలని, ముఖ్యంగా డబ్ల్యూఈఎఫ్ అభివృద్ధి చేసిన 'స్ట్రాటజిక్ సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ ఫ్రేమ్‌వర్క్'ను ప్రయోగాత్మకంగా అమలు చేసి, నిపుణులైన మానవ వనరులను ప్రోత్సహించాలని కోరారు. సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవిల్యూషన్ ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, దీని విజయానికి భాగస్వాముల సహకారం అత్యంత కీలకమని లోకేశ్ అన్నారు. ఈ ప్రయాణంలో కేవలం ఆర్థికంగానే కాకుండా, మేధోపరంగా, కార్యనిర్వహణ పరంగా కూడా సంస్థాపక భాగస్వాములుగా చేరాలని జెరెమీని ఆహ్వానించారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తిపై జెరెమీ జుర్గెన్స్ సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో క్లీన్ ఎనర్జీ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తమ 'మొబిలైజింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫర్ క్లిన్ ఎనర్జీ ఇన్ ఇమర్జింగ్ ఎకానమీస్ కార్యక్రమం ద్వారా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, 'ఎనర్జీ లెర్నింగ్ ప్రోగ్రాం' ద్వారా యువతలో నైపుణ్యాలను పెంచుతామని తెలిపారు. సైబర్‌సెక్యూరిటీపై తమ సెంటర్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని, ఏపీ ప్రభుత్వానికి అవసరమైన సహకారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

# పౌరులకు బలమైన ఈసీ అవసరం': బీహార్ ఎన్నికలపై ఎంకే స్టాలిన్



**నమస్తే హైదరాబాద్ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా 202 సీట్లతో ఎన్డీఏ ఘన విజయాన్ని దక్కించుకోగా.. మహాగఠ్‌బంధన్ ఘోర పరాభవం పాలైంది. ఈ నేపథ్యంలో.. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ తన ప్రత్యేక విశ్లేషణను ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. ఈ ప్రకటనలో ఆయన విజయం సాధించిన నితీష్ కుమార్‌కు అభినందనలు తెలుపుతూనే.. ఎన్నికల్లో గెలిచేందుకు తీవ్రంగా కష్టపడిన తేజస్వీ యాదవ్‌పై ప్రశంసలు కురిపించారు. మరోవైపు భారత ఎన్నికల సంఘం పని తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో ఈ విషయం కాస్తా జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. "బీహార్ ఎన్నికల్లో నిర్ణయాత్మక విజయం సాధించిన సీనియర్ నాయకులు నితీష్ కుమార్ గారికి నా అభినందనలు. బీహార్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షిస్తున్నాను. అదే విధంగా అలసిపోకుండా ప్రచారం చేసిన యువ నాయకులు తేజస్వి యాదవ్‌ను కూడా అభినందిస్తున్నాను" అని స్టాలిన్ మొదట పేర్కొన్నారు. ఆ తర్వాత ఫలితాలు ఈసీఐ దుశ్చర్యలను కడిగిపారేయవని చెప్పారు. ఈసీఐ ప్రతిష్ట ప్రస్తుతం పాతాళానికి చేరిందని చెప్పారు. ఈ దేశ పౌరులు ఒక బలమైన, నిష్పక్షపాతమైన ఎన్నికల సంఘాన్ని కోరుకుంటున్నారని వివరించారు. ఓడిపోయిన వారిలో కూడా విశ్వాసాన్ని నింపే విధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

ఫలితాల వెనుక నాలుగు ప్రధాన అంశాలు

బీహార్ ఎన్నికల ఫలితాల ద్వారా అందరూ నేర్చుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన పాఠాలు ఉన్నాయని చెప్పిన సీఎం స్టాలిన్.. వాటిని విశ్లేషించారు. ఎన్నికల ఫలితాలు నాలుగు ప్రధాన అంశాలను ప్రతిబింబిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో ఒకటి సంక్షేమ పథకాల అమలని, రెండోది సామాజిక, సైద్ధాంతిక కూటములని తెలిపారు. ఇక మూడోది స్పష్టమైన రాజకీయ సందేశమని, నాలుగోది చివరి ఓటు పడే వరకు అంకిత భావంతో కూడిన నిర్వహణ ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఫలితాల నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలను ఇండియా కూటమి నాయకులు అర్థం చేసుకోగల సమర్థులు అని.. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి వ్యూహాత్మకంగా ప్రణాళికలు రూపొందించగలరని స్టాలిన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# పార్టీ నుంచి కేంద్ర మాజీమంత్రి సహా ముగ్గురు సస్పెండ్,,,

## బిహార్ బీజేపీలో తీవ్ర కలకలం

**నమస్తే హైదరాబాద్ :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన తర్వాతి రోజే.. బీజేపీ సంచలన నిర్ణయం తీసుకుంది. బిహార్ ఎన్నికల సమయంలో.. బీజేపీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు సీనియర్ నేతలను సస్పెండ్ చేయడం ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర అలజడి రేపింది. ఇక సస్పెన్షన్ వేటు పడిన ముగ్గురిలో కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నేత ఆర్‌కే సింగ్ కూడా ఉండటం గమనార్హం. ఆర్‌కే సింగ్‌తోపాటు.. ఎమ్మెల్సీ అశోక్ అగర్వాల్, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్‌లపై వేటు పడింది.

6లో



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.1,201 కోట్ల బంపర్ పెట్టుబడి.. రేమండ్‌తో కొత్త ఒడంబడిక!

**నమస్తే హైదరాబాద్ :** సీఐఐ వేదికగా ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడుల జాతర జరిగింది. ప్రముఖ సంస్థ రేమండ్ రూ.1,201 కోట్లతో మూడు కొత్త ప్రాజెక్టులను రాష్ట్రంలో ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రేమండ్ ఎండీ గౌతమ్ మైనీ సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఇది కీలకమైన అడుగని సీఎం వ్యాఖ్యానించారు.

రేమండ్ సంస్థ ఈ ప్రాజెక్టుల ద్వారా ఏరోస్పేస్, రక్షణ రంగాలకు అవసరమైన అత్యాధునిక పరికరాలను తయారు చేయనుంది. ఈ పరికరాలు దేశ అవసరాలను తీర్చడమే కాక, రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను కూడా పెంచనున్నాయి. ఈ చొరవను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి ఇలాంటి పెట్టుబడులు ఊతమిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకొస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. రేమండ్ సంస్థ ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ కూడా అందించనుంది. ఇది రాష్ట్రంలో యువత ఉపాధికి గొప్ప అవకాశంగా నిలుస్తుందని అధికారులు చెబుతున్నారు. ఈ పెట్టుబడులతో రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా మరింత బలోపేతం కానుంది. సీఐఐ వేదిక ద్వారా రాష్ట్ర



ప్రభుత్వం మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు కృషి చేస్తోంది. రేమండ్‌తో ఈ ఒప్పందం రాష్ట్ర పారిశ్రామిక రంగంలో కొత్త ఒరవడిని సృష్టించనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా మార్చే లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టులతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# హిందూపురంలో వైసీపీ ఆఫీసుపై దాడి



**నమస్తే హైదరాబాద్ :** సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. హిందూపురంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. హిందూపురం వైసీపీ ఇంఛార్జి దీపిక రెడ్డి భర్త వేణు రెడ్డి ఆఫీసు మీద టీడీపీ కార్యకర్తలు దాడి చేశారు. కార్యాలయం అద్దాలు, ఫర్నీచర్ ధ్వంసం చేశారని వైసీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. దేవాలయం లాంటి తమ పార్టీ ఆఫీసుపై దాడి చేశారంటూ వైసీపీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

300 మంది టీడీపీ కార్యకర్తలు ఒక్కసారిగా వచ్చి తమ పార్టీ కార్యాలయంపై దాడి చేశారని.. ఇంత జరుగుతున్నప్పటికీ పోలీసులు అరగంట పాటు రాలేదని ఆరోపించారు. రాజకీయంగా ఏవైనా విమర్శలు చేస్తే, రాజకీయంగానే సమాధానం చెప్పాలి గానీ, ఇలా భౌతిక దాడులు చేస్తారా అని ప్రశ్నించారు.

హిందూపురంలోని వైసీపీ ఆఫీసు మీద టీడీపీ నేతలు, బాలకృష్ణ అభిమానులు చేసిన దాడి.. ప్రజాస్వామ్యంపై జరిగిన ప్రత్యక్ష దాడిగా వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇలాంటి అనాగరిక చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ట్వీట్ చేశారు. ఆఫీసులపై దాడులు చేయటం, ఫర్నీచర్ ధ్వంసం చేయడం, అద్దాలు పగలగొట్టడం, కార్యకర్తలపై భౌతిక దాడులను రాజకీయ పార్టీలు మొదలుపెడితే.. అది ప్రజాస్వామ్యం పతనానికి నిదర్శనమన్నారు.

పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు. పోలీసుల మౌనం నిర్లక్ష్యం కాదన్న వైఎస్ జగన్.. చంద్రబాబు రాజకీయ ఎజెండా కోసం ఆంధ్రప్రదేశ్ శాంతిభద్రతల యంత్రాంగాన్ని బహిరంగంగా దుర్వినియోగం చేస్తున్నారనే హెచ్చరిక అంటూ ట్వీట్ చేశారు. ఈ దాడిని వైసీపీతో పాటుగా.. ప్రజాస్వామ్యాన్ని, రాజకీయ స్వేచ్ఛను నమ్మే ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ తరుపున దీపిక బరిలో నిలిచారు. అయితే టీడీపీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ చేతిలో ఓటమి పాలయ్యారు. హిందూపురం నుంచి బాలయ్య మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారు. అయితే నందమూరి కుటుంబం హిందూపురం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించడం ఇదే తొలిసారి కాదు. గతంలో ఎన్టీఆర్. ఆయన తనయుడు నందమూరి హరికృష్ణ కూడా ఇక్కడి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. 1985 నుంచి అంటే తెలుగుదేశం పార్టీ ఏర్పాటైన నాటి నుంచి హిందూపురం నియోజకవర్గ ప్రజలు ఆ పార్టీనే గెలిపిస్తూ వస్తున్నారు. చివరకు వైఎస్ జగన్ సునామీలోనూ 2019లో బాలయ్య ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాయలసీమలో టీడీపీకి మూడు సీట్లు వస్తే.. అందులో హిందూపురం ఒకటి కావటం విశేషం. అయితే ఈ విషయాలను దృష్టిలో పెట్టుకునే వైసీపీ ఇంఛార్జి దీపిక భర్త వేణు రెడ్డి ఇటీవల హాట్ కామెంట్స్ చేశారు. లేపాక్షిలో జరిగిన వైసీపీ సమావేశంలో మాట్లాడుతూ.. బాలకృష్ణపై కీలక వ్యాఖ్యలు చేశారు. హిందూపురం ప్రజలు 40 ఏళ్ల నుంచి బానిస బతుకులు బతుకుతున్నారంటూ వేణు రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎక్కడో హైదరాబాద్‌లో కూర్చున్న వాడి కాళ్ల కింద బానిసలుగా బతుకుతున్నామంటూ పరోక్షంగా బాలకృష్ణను ఉద్దేశించి హాట్ కామెంట్స్ చేశారు. వారికి ఓట్లేస్తాం.. వారు హైదరాబాద్‌లో ఉంటారు.. మనమిక్కడ బానిస బతుకులు బతుకుతున్నామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో బాలయ్యపై వేణు రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగానే ఈ దాడి జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు.


# ఎమ్మెల్యేలకూ టైమ్ టేబుల్.. చంద్రబాబు స్ట్రాటజీ!

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. తెలుగుదేశం పార్టీపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కొంతమంది తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేల వ్యవహార శైలి చర్చనీయాంశమైన నేపథ్యంలో చంద్రబాబు పాలనతో పాటుగా పార్టీపైనా ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి సుమారుగా 16 నెలలు దాటిపోయింది. అయితే ఇన్ని రోజులైనా కొంతమంది ఎమ్మెల్యేలు తీరు మార్చుకోలేదని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా ప్రజల్లో ఉండాలంటూ తాను చేసిన సూచనలు పాటించడం లేదని భావిస్తున్నట్లు తెలిసింది. ఇటీవలే 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించిన సంగతి తెలిసిందే.

ప్రభుత్వ కార్యక్రమాల్లో కొంతమంది ఎమ్మెల్యేలు చురుగ్గా పాల్గొనడం లేదని చంద్రబాబు దృష్టికి వచ్చినట్లు సమాచారం. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కొంతమంది ఎమ్మెల్యేలు అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు చంద్రబాబు దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలోనే 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని ఇటీవల ఆదేశించారు. వారి నుంచి వివరణ కూడా తీసుకోనుంది టీడీపీ అధిష్టానం.

మరోవైపు తన చుట్టూ తిరగకుండా ప్రజల్లో నిత్యం తిరుగుతూ ఉండాలని ఎమ్మెల్యేలకు చంద్రబాబు పలు సార్లు సూచించారు. అలాగే కొత్తగా ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారికి కూడా చంద్రబాబు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలని.. విపక్షం చేసే దుష్ప్రచారం తిప్పికొట్టాలని ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశం చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు మరో ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. పార్టీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులకు టీడీపీ అధిష్టానం కొత్తగా టైమ్ టేబుల్ రూపొందించినట్లు సమాచారం.

కొత్త టైమ్ టేబుల్ ప్రకారం.. టీడీపీ ఎమ్మెల్యేలు ప్రతి నెలా ఒకటో తేదీ క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలి.అలాగే ప్రతి నెలా 5వ తేదీన తమ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యేలు సందర్శించారు. ఆ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతులను పరిశీలించాలి. అలాగే ప్రతి నెలా10వ తేదీన తమ నియోజకవర్గం పరిధిలోని అన్న క్యాంటిన్‌లో ఎమ్మెల్యేలు భోజనం చేయాల్సి ఉంటుంది. అన్న క్యాంటీన్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న భోజనం ఎలా ఉందనేది తెలుసుకోవటంతో పాటుగా ప్రజలకు



వివరించాలి. వీటితో పాటుగా ప్రతి నెలా 15వ తేదీన తమ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యేలు తనిఖీ చేయాలి. ఆస్పత్రిలోని రోగుల సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకోవాలి. డాక్టర్లు, వైద్య సిబ్బంది సమస్యలపైనా దృష్టి పెట్టాలి. అలాగే 20వ తేదీన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ, టీడీపీ కార్యకర్తల బీమాకు సంబంధించిన చెక్కులను పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుంది. ప్రతి నెలా 25వ తేదీన తమ నియోజకవర్గంలోని ఎమ్మార్వో కార్యాలయం లేదా ఇతర ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేయాలని టీడీపీ అధిష్టానం స్పష్టం చేసినట్లు సమాచారం. అలాగే నెలలో ఒకరోజు తప్పనిసరిగా ఏదో ఒక గ్రామంలో పాదయాత్ర చేసి.. ప్రజలతో మమేకం కావాలని పార్టీ అధిష్టానం స్పష్టం చేసినట్లు సమాచారం.

# రెండు అల్పపీడనాలు రూపం.. పలు జిల్లాల్లో భారీ వర్షాల అలెర్ట్!



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర వాతావరణంపై ప్రస్తుతం రెండు అల్పపీడనాల ప్రభావం కనిపిస్తోందని ఏపీ వాతావరణ శాఖ తెలిపింది. వీటి ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు సూచించింది.నైరుతి బంగాళాఖాతం%-%శ్రీలంక తీర ప్రాంతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడినట్టు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ వ్యవస్థకు అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని చెప్పారు. రాబోయే 24 గంటల్లో ఇది పశ్చిమ%-%వాయువ్య దిశగా క్రమంగా కదిలే అవకాశం ఉందని వెల్లడించారు. దీని కారణంగా దక్షిణ కోస్తా ప్రాంతాల్లో గంటకు 35%-%55 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచవచ్చని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సోమవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని ఆయన హెచ్చరించారు.

లిమూడు రోజుల పాటు ఏపీలో వర్షాలు సోమవారం (17%-11-%2025) న నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అలాగే ప్రకాశం, కడప జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు నమోదయ్యే సూచనలు ఉన్నాయి.

-పిడుగులతో కూడిన వర్షాల హెచ్చరిక మంగళవారం (18%-11-%2025) రోజున నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో వచ్చే భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. ప్రకాశం, సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కూడా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.నవంబర్ 21న మరో అల్పపీడనం ఇప్పటికే ఏర్పడిన అల్పపీడనం ప్రభావం కొనసాగుతుండగా నవంబర్ 21 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో కొత్త అల్పపీడనం పుట్టే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ సూచనలు పరిశీలిస్తే, ఈ రెండవ వ్యవస్థ ప్రభావంతో నవంబర్ 24 నుండి 27 వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రైతులు తమ వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# 32 చోట్ల కెమెరాలు..

## స్పీడ్ 100 కి.మీ. దాటితే క్షణాల్లో ఫైన్



**నమస్తే హైదరాబాద్ :** మీ చేతిలో బైక్ ఉంది.. దారిలో విశాలంగా.. కొత్తగా వేసిన హైవే కనిపించిందనుకోండి.. మేఘాలలో తేలిపొమ్మనంది అంటూ దూసుకెళ్లాలనే కోరిక కలుగుతుంది. బ్రేకులు వదిలేసి బైక్‌ను పరుగులు తీయించమని మనసు పరుగులు తీస్తుంది. అయితే అలాంటి వారికి అధికారులు షాకిస్తున్నారు. హైవేల మీద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తూ.. అలాంటి వారి వేగానికి బ్రేకులేస్తున్నారు. ప్రమాదాలను నియంత్రించేందుకు ఈ తరహా చర్యలు చేపడుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కొత్తగా జాతీయ రహదారి 340సీ నిర్మించారు. నాలుగు వరుసలుగా ఈ జాతీయ రహదారి నిర్మాణం జరిగింది. కొత్త జాతీయ రహదారి కావటంతో వాహనదారులు హైవే మీద దూసుకెళ్తున్నారు. అయితే అలాంటి వారికి కళ్లెం వేసేందుకు అధికారులు 32 సీసీ కెమెరాలను హైవే మీద ఏర్పాటు చేయించారు. డిజిటల్ తెరలు కూడా అమర్చారు. వీటి సాయంతో వాహనాల వేగాన్ని నియంత్రిస్తున్నారు. హైవే మీద వాహనం ఎంత వేగంతో వెళ్తోందనేదీ ఈ డిజిటల్ తెరలు చూపిస్తాయి. అలాగే ఏదైనా వాహనం 100 కిలోమీటర్లకు మించి వేగంతో వెళ్లినట్లయితే.. ఇవి బీప్ సౌండ్ ఇచ్చి అప్రమత్తం చేస్తాయి. ఇక వీటిని సోలార్ ఎనర్జీ సాయంతో పనిచేసేలా రూపొందించారు. అర కిలోమీటర్ దూరంలో జరిగిన ఘటనలను కూడా గుర్తించి.. రికార్డు చేసే సామర్థ్యం ఈ సీసీ కెమెరాలకు ఉంది. మరోవైపు 587 కోట్ల రూపాయలు ఖర్చుచేసి వీటిని ఏర్పాటు చేయించారు. నన్నూరు టోల్ ప్లాజా నుంచి మండ్లెమ్ వరకూ 34 కిలోమీటర్ల మేరకు 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో ప్రతి రోజూ 5 వేలకుపైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే వాహనదారులు అతివేగంతో వెళు_న్నారనే కారణంగా అధికారులు ఈ ఏర్పాటు చేయించారు.మరోవైపు ఈ సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేశారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది నిరంతరం ఈ సీసీ కెమెరాల ద్వారా వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తుంటారు. జాతీయ రహదారిపై ఏదైనా అనుకోని ఘటన జరిగితే కంట్రోల్ రూమ్ నుంచే కెమెరాల ద్వారా వాటిని రికార్డు చేసుకునే వీలుంది.మరోవైపు త్వరలోనే వీటిని పోలీస్ శాఖతో అనుసంధానం చేసే ఆలోచనలో అధికారులు ఉన్నారు. అతివేగంతో ఎవరైనా రూల్స్ ఉల్లంఘిస్తే కంట్రోల్ రూమ్ నుంచి అలాంటి వారిని గుర్తించి జరిమానా విధిస్తారు. ఈ జరిమానా విషయం సదరు వాహనదారుడికి మెసేజు రూపంలో వెళ్తుంది.

ఇక బిహార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇంఛార్జ్ అరవింద్ శర్మ ఈ ముగ్గురు నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పార్టీకి నష్టం కలిగించినందుకు గాను.. వారిని ఎందుకు బహిష్కరించకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశాలు జారీ చేశారు. ఆరా నియోజకవర్గం నుంచి గెలిచిన మాజీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్ .. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటి నుంచి బీజేపీ నాయకత్వంపై, బిహార్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు.

ఇక మరీ ముఖ్యంగా బిహార్ బీజేపీలో కీలక నేత, బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి టార్గెట్‌గా విమర్శలు గుప్పించారు. ఎన్నికల వ్యూహకర్త, జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ చేసిన అవినీతి ఆరోపణలకు తోడు.. ఆర్‌కే సింగ్ కూడా సామ్రాట్ చౌదరిపై తీవ్ర విమర్శలు చేయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. సామ్రాట్ చౌదరి, బిహార్ బీజేపీ చీఫ్ దిలీప్ జైస్వాల్‌ను.. హత్య నిందితులు అంటూ ఆర్‌కే సింగ్ అభివర్ణించడం తీవ్ర దుమారానికి కారణం అయింది. ఇలాంటి నాయకులకు ఓటు వేయడం కంటే.. నీళ్లలో మునిగి చావడం మంచిదని బిహార్ ఎన్నికలకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఈ సందర్భంగా సామ్రాట్ చౌదరి.. చదువుకున్న చదువుపై వచ్చిన అనుమానాలను ఆయన నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా.. జేడీయూకు చెందిన గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు అనంత్ సింగ్‌ను టార్గెట్ చేస్తూ కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్‌కే సింగ్ తీవ్ర విమర్శలు చేసిన.. సామ్రాట్ చౌదరి, ఆర్‌కే సింగ్ కూడా తమ నియోజకవర్గాల్లో ఈ ఎన్నికల్లో విజయం సాధించారు.బిహార్ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన ఆర్‌కే సింగ్.. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర హోం శాఖ కార్యదర్శిగా పనిచేశారు. 2013లో బీజేపీలో చేరిన ఆర్‌కే సింగ్.. 2014, 2019లో ఆరా నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 2014 నరేంద్ర మోదీ కేబినెట్‌లో.. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు.

# గిద్దలూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆభరణాల దొంగతనం ప్రత్యేక బృందాల దర్యాప్తుతో ముద్దాయిల అరెస్టు




**నమస్తే హైదరాబాద్ :** పట్టుకున్న ముగ్గురు నిందితులను గిద్దలూరు పోలీస్ స్టేషన్ లో మీడియా ముందు హాజరు పెట్టిన మార్కాపురం డిఎస్పి యు నాగరాజు ....దొంగతనం త్వరితగతంలో పట్టుకున్నందుకు గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ ఒంగోలు సిపిఐ సుధాకర్ ట్రాఫిక్ సిఐ జగదీష్ సిబ్బందిని ఎస్పీ హర్షవర్ధన్ అభినందించారని డీఎస్పీ తెలియజేశారు.గిద్దలూరులో పోలీసుల అప్రమత్తంతో దొంగల భయంతో వనికి పోతున్న ప్రజలకు మంచి రోజులు వస్తున్నాయని ప్రశంసిస్తున్నారు....

# జె ఎల్ మురళీధర్ ను కలిసిన.. డాక్టర్ ఆకుపాటి వెంకటేష్





**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ సోదరులు జె.ఎల్ మురళీధర్ ని తన కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# రోడ్ సేఫ్టీ ఉమెన్ సేఫ్టీ తదితర అంశాలపై అమరావతి పోలీసులు అవగాహన





**నమస్తే హైదరాబాద్ :** క్రోసూరు జంక్షన్ లో వాహనదారులకు రోడ్ సేఫ్టీ(ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్) మీద అవగాహన కార్యక్రమం అమరావతి మండల సిఐఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు . అదేవిధంగా ఎస్ ఆర్ కె హెచ్ స్కూల్లో ఉమెన్ సేఫ్టీ, ర్యాగింగ్ ఇతర అంశాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు









**నమస్తే హైదరాబాద్ :** గిద్దలూరు మండలం గిద్దలూరు ఓంగోల్ హైవే రోడ్డులో మిస్టర్ చాయ్ దుకాణ సమీపంలో%ూ్రా26జూా%0111 గల కారు బ్లూపోర్స్ డ్యూటీలో ఉన్న షేక్ నాయబ్ రసూల్ మరియు సయ్యద్ కాజా పీరా 100 కి వచ్చిన ఫిర్యాదు నిమిత్తం ఆ కారును ఆపి సమాచారం తెలుసుకుంటుడగా కార్ డ్రైవర్ కానిస్టేబుల్ పై కారు ను తగిలించి పరార్ కావడం తో కానిస్టేబుల్ కు గాయాలు ...

కానిస్టేబుల్ నాయబ్ రసూల్ కి గాయాలు..

ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్..

పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది....

# ఏపీలో మరో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు.... చంద్రబాబు సమక్షంలో ఒప్పందం



ఆంధ్రప్రదేశ్‌లో మరో కొత్త ఎయిర్‌పోర్టు నిర్మాణం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఏపీలో ప్రస్తుతం 7 విమానాశ్రయాలు అందుబాటులో ఉన్నాయి. అయితే మరో ఏడు కొత్త ఎయిర్‌పోర్టులను ఏర్పాటు చేసి.. ఏపీని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా ఉత్తరాంధ్రలో మరో విమానాశ్రయం ఏర్పాటు చేయనున్నారు. ఉత్తరాంధ్రలో ఇప్పటికే విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులో ఉంది. దీనికి జతగా విజయనగరం జిల్లాలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్నారు. 2026 జూన్ నాటికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం (అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం) నుంచి విమాన సర్వీసులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఉత్తరాంధ్రలో మరో ఎయిర్‌పోర్టు ఏర్పాటు దిశగా శనివారం కీలక ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది. శ్రీకాకుళం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మధ్య శనివారం అవగాహన ఒప్పందం కుదిరింది. సీఎం చంద్రబాబు, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సమక్షంలో ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేసి పరస్పరం మార్చుకున్నారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లాలో విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్రకు కనెక్టివిటీ పెరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్ పోర్టు వలన ఆ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి కావటంతో పాటుగా పర్యాటకంగానూ లాభం చేకూరుతుందన్నారు. శ్రీకాకుళం ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం ప్రస్తుతం స్థలాలను పరిశీలిస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. మరోవైపు శ్రీకాకుళానికి సుమారుగా 70 కిలోమీటర్ల దూరంలో.. సముద్ర తీరానికి సమీపంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎయిర్ పోర్టు నిర్మాం కోసం పలు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలిస్తున్నారు. మరోవైపు భోగాపురంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే జూన్ నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకూ భోగాపురం ఎయిర్ పోర్టు పనులు సుమారుగా 92 శాతం పూర్తయ్యాయి.

డిసెంబర్ నెలలో ఫ్లైట్ టెస్ట్ చేయనున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఇటీవల ప్రకటించారు. మరోవైపు భోగాపురం విమానాశ్రయం లో విమానయాన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు రామ్మోహన్ నాయుడు ఇటీవల తెలిపారు. భోగాపురం విమానాశ్రయం పూర్తి అయితే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ ఎయిర్‌పోర్టును ప్రారంభించనున్నారు.



# ఆధునికాంధ్ర పత్రిక మరియు లోగో ను ఆవిష్కరించిన హైదరాబాద్‌లో ఏసీపీ కిరణ్‌కుమార్.





**నమస్తే హైదరాబాద్ :** ఆధునికాంధ్ర పేరుతో కొత్తగా వెలువడుతున్న పత్రికను కంభం పట్టణం లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమాన్ని హైదరాబాద్ నగర అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కిరణ్‌కుమార్ శనివారం ఆవిష్కరించారు. ఆధునికాంధ్ర పత్రిక ప్రజలకు నిజమైన సమాచారం అందించాలని, సామాజిక సమస్యలపై స్పష్టతనిచ్చే విధంగా జర్నలిజం జరగాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమానికి బేస్తవారిపేట ఎస్సై రవీంద్రరెడ్డి, కంభం ఎస్సై నరసింహారావు, బేస్తవారిపేట ఎంపీడీవో రంగనాయకులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. పత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల వార్తలకు ప్రాధాన్యత కల్పించడం అత్యంత అవసరమని, ఆధునికాంధ్ర పత్రిక ఆ దిశగా ముందుకొస్తోందని అభినందించారు.అధికారులతో పాటు పలువురు పాత్రికేయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పత్రిక పాత్రికేయులు ప్రజల సమస్యలను నిజాయితీగా ఎత్తిచూపి, ప్రభుత్వ పాలనలో ఉన్న లోపాలను వెలికి తీయాలని వారు అభిప్రాయపడ్డారు.

పత్రిక ప్రతినిధులు మాట్లాడుతూ, ఆధునికాంధ్ర వార్తలను సంక్షిప్తంగా, నిజానిజాలను ఆధారంగా ప్రజలకు అందజేయడమే తమ లక్ష్యమని తెలిపారు.....

# బిందు సేద్యం వైపు మొగ్గు

బిందు, తుంపర్ల సేద్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుండడంతో రైతులు ఆసక్తి చూపుతున్నారు. పలు మండలాల్లో పండ్లు, పూల తోటలు సాగు చేస్తుండగా, మిగిలిన అన్ని మండలాల్లో కూరగాయలు సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. కాగా ప్రభుత్వం జిల్లాలో 2025-26 సంవత్సరానికి రూ.16.32 కోట్లతో 2 వేల హెక్టార్లలో బిందు, తుంపర్ల సేద్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు రూ.12 కోట్లు రాయితీని ప్రకటించింది.

జిల్లాలో అక్టోబరు నెలాఖరు వరకు బిందు, తుంపర్ల సేద్యం కోసం 2,276 మందికిపైగా రైతులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటి వరకు 1,035 హెక్టార్లలో సాగు చేసేందుకు 1,004 రైతుల దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇందులో అన్ని అర్హతలున్న 270 మందికి సుమారు 249 హెక్టార్లలో సాగు చేసేందుకు ఆమోద ముద్ర వేశారు. ఇందులో 172 మంది రైతులకు బిందు, తుంపర్ల సేద్య రాయితీ పరికరాలను అందజేశారు. జిల్లాకు ఆరు మైక్రో ఇరిగేషన్ కంపెనీలను కేటాయించి రాయితీ పరికరాలను పంపిణీ చేస్తున్నారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ బిందు, తుంపర్ల సేద్యం చేసేందుకు రైతుల నుంచి అన్ని రైతు సేవా కేంద్రాల్లో, మండల అభివృద్ధి కార్యాలయాల్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నారు. దరఖాస్తుతో భూమి హక్కుపత్రం, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌పుస్తకం, భూమి ఎఫ్‌ఎంబీ, నీటి వనరులైన బోరు, బావి, సమీపంలో పంట కాలువ ఉన్నా ఆ వివరాలు జోడించాల్సి ఉంటుంది. బిందు సేద్యం చేసేందుకు చేసిన దరఖాస్తులను మండల స్థాయి అధికారులు పరిశీలన అనంతరం యూనిట్లు మంజూరు చేస్తున్నారు. ప్రతి ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో మాత్రమే బిందు సేద్యం పరికరాలు మంజూరు చేసేవారు. కానీ కూటమి ప్రభుత్వం ఆగస్టు నెల నుంచే కొత్త యూనిట్లు మంజూరు చేస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో దేవరాపల్లి, కె.కోటపాడు, సబ్బవరం, చీడికాడ, రావికమతం, అనకాపల్లి, మాడుగుల, చోడవరం, కోటవుటర్ల, రోలుగుంట, నర్సీపట్నం, మాకవరపాలెం గొలుగొండ, నాతవరం మండలాల్లో రకరకాల కూరగాయల సాగు చేస్తున్నారు. ఎక్కువగా వంగ, బీర, బెండ, టమాటా, బీన్స్ వంటి కూరగాయల సాగు చేస్తున్నారు. పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, ఎలమంచిలి మండలాల్లో ఉద్యాన పంటలైన తమలపాకులు, అరటి, జామ, మామిడి, కొబ్బరి, చెరుకు, డ్రాగన్, బొప్పాయి వంటి పంటల సాగు చేస్తున్నారు. గత ఏడాది నుంచి ప్రభుత్వం బిందు, తుంపర్ల సేద్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా రాయితీలు అందిస్తుండడంతో రైతులు మరింత ఆసక్తితో బిందు, తుంపర్ల సేద్యం చేస్తున్నారు.రాయితీపై పరికరాలు అందజేత బిందు, తుంపర్ల సేద్యం చేసే సన్న, చిన్నకారు ఎస్సీ, ఎస్టీ (ఐదు ఎకరాల కంటే తక్కువ భూమి గల) రైతులకు వంద శాతం, ఇతర రైతులకు 90 శాతం రాయితీతో రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మైక్రో ఇరిగేషన్ శాఖ ద్వారా పరికరాలను అందిస్తోంది. ఒక్కో రైతుకు గరిష్ఠంగా రూ.2.18 లక్షలు వరకు బిందు సేద్యం పరికరాలు అందిస్తున్నారు. ఐదు నుంచి 10 ఎకరాల్లోపు ఉన్న రైతులకు 90 శాతం గరిష్ఠంగా, ఆపైన సాగు చేసే రైతులకు 50 శాతం రాయితీ అందిస్తున్నారు. కాగా బిందు, తుంపర్ల సేద్యంతో పంటకు సరిపడా నీరు అందుతుందని, దీని వలన దిగుబడులు సాధారణం కంటే ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి జీవీ లక్ష్మి తెలిపారు.



# సినిమా



## అంతా ఫాలో కావాల్సిందే!

చిన్న సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టి నేషనల్ క్రష్‌గా ఎదిగింది రష్మిక. పుష్ప సినిమాతో శ్రీవల్లిగా అభిమానులను అలరించిన ఈ క్రేజీ భామ ఇటీవల గర్ల్‌ఫ్రెండ్ అంటూ ప్రేక్షకులను పలకరించింది. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ, యూత్ ను ఆకట్టుకుంటున్న రష్మిక.. బాలీవుడ్ లో కూడా సత్తాచాటి బడా స్టార్ల సరసన చాన్స్ కొట్టేస్తున్నారు.దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి' అనే సామెత సినీ పరిశ్రమకు చక్కగా సరిపోతుంది. ఒక్క హిట్? పడితే చాలు హీరోహీరోయిన్లు భారీగా రెమ్యునరేషన్? పెంచేస్తున్నారు. ముఖ్యంగా హీరోయిన్లు ఈ టెక్నిక్?ను ఫాలో అవుతూ ప్రొడ్యూసర్లకు షాక్? ఇస్తున్నారు. ఒకప్పుడు హీరోయిన్ల దృష్టంతా వరుస సినిమాలు, స్టార్? హీరోల పక్కన ఛాన్సులపైనే ఉండేది. కానీ ఈతరం హీరోయిన్లు మాత్రం రెమ్యునరేషనే లక్ష్యంగా కెరీర్?ని ప్లాన్? చేసుకుంటున్నారు.

ఇదే ఇప్పుడు ఇండస్ట్రీలో ట్రెండ్?గా మారింది. సాధారణంగా హీరోలు, హీరోయిన్లు స్క్రిప్ట్ ఆమోదించిన తర్వాతే రెమ్యునరేషన్ ఫిక్స్ చేసుకుంటారు. కానీ గత కొన్నేళ్లుగా కొందరు స్టార్లు ముందు షూటింగ్ పూర్తి చేసి, రిలీజ్ తర్వాత కలెక్షన్ల ఆధారంగా పారితోషికం తీసుకుంటున్నారు. పాన్-ఇండియా స్టార్ రష్మిక మందన్నా తన లేటెస్ట్ ఫిల్మ్ 'ద గర్ల్‌ఫ్రెండ్' తో ఈ జాబితాలో చేరిపోయింది. నిర్మాత ధీరజ్ మోగ్రే ప్రమో ఈవెంట్‌లో స్వయంగా ఈ విషయాన్ని బయటపెట్టారు.

నిర్మాత ఏం చెప్పారంటే..

నిర్మాత ధీరజ్ మాట్లాడుతూ.. 'రష్మిక మా సినిమాకు పూర్తి కమిట్‌మెంట్ ఇచ్చింది. షూటింగ్‌లో ఎలాంటి డిమాండ్లు లేకుండా స్క్రిప్ట్‌కు ప్రాధాన్యత ఇవ్వడం మా ప్రాజెక్ట్‌కు బూస్ట్ అయింది. రిలీజ్ తర్వాత కలెక్షన్ల బట్టి రెమ్యునరేషన్ ఫైనల్ చేద్దాం అని ఆమెనే ప్రతిపాదించింది' అంటూ చెప్పుకొచ్చారు. ఇది రష్మిక ధైర్యానికి, సినిమాపై విశ్వాసానికి నిదర్శనం. ఎందుకంటే, ఫ్లాప్ అయితే ఆర్టిస్ట్‌కు రిస్క్ ఎక్కువ. అయినా రష్మిక లాంటి స్టార్లు ఇలా చేయడం ప్రొడ్యూసర్లకు ఎంకరేజ్‌మెంట్.

రెమ్యునరేషన్? తగ్గించుకుని..

నవంబర్ 7న రిలీజ్ అయిన 'ద గర్ల్‌ఫ్రెండ్'లో రష్మిక సోలో లీడ్‌గా అద్భుతంగా నటించింది. రాహుల్ రవీంద్రన్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ ఎమోషనల్ లవ్ స్టోరీ యంగ్ గర్ల్ పాత్రలో ఆమె అదరగొట్టింది. రిలీజ్ నుంచే పాజిటివ్ రివ్యూలు వరుసలు. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ హైప్ క్రియేట్ చేస్తున్నారు. మొదటి వీకెండ్‌లో తెలుగు, హిందీ వెర్షన్లు కలిపి రూ. 25 కోట్లు దాటింది. ట్రేడ్ అనాలిస్టుల ప్రకారం, వీక్‌డేస్‌లోనూ కలెక్షన్లు స్టెడీగా ఉన్నాయి.





## ఇవి తెలుసుకోకపోతే ఆ సమస్యలు పక్కా..

పెరుగు మన ఆహారంలో ఒక ముఖ్యమైన భాగం. ఇది రుచికరమైనది, జీర్ణక్రియకు సహాయపడడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఎముకలను బలోపేతం చేస్తుంది. అయితే పెరుగును సరైన సమయంలో, సరైన విధానంలో తినడం చాలా ముఖ్యం. లేదంటే అది మేలుకు బదులు హాని కలిగిస్తుంది. చాలా మంది పెరుగు తినేటప్పుడు కొన్ని సాధారణమైన, కానీ తీవ్రమైన తప్పులు చేస్తారు.పెరుగు తినేటప్పుడు చేయకూడని ముఖ్యమైన తప్పులు:

రాత్రిపూట తినకూడదు

రాత్రిపూట పెరుగు తినడం వల్ల శరీరంలో కఫం పెరిగి, జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. అలాగే ఖాళీ కడుపుతో పెరుగు తినడం అస్సలు మంచిది కాదు. దీని వల్ల అసిడిటీ లేదా గ్యాస్ సమస్యలు రావచ్చు. అందుకే దీన్ని ఎప్పుడూ భోజనంలో భాగంగా తీసుకోవాలి.

వీటితో కలిపి తినకూడదు

పెరుగును మాంసాహారంతో కలిపి తినకూడదు. ఈ రెండింటి స్వభావాలు వేరుగా ఉ ఒడటం వల్ల జీర్ణవ్యవస్థలో సమస్యలు లేదా అలెర్జీలు రావచ్చు. అలాగే, పెరుగులో ఎక్కువ చక్కెర కలపడం వల్ల దాని ప్రోబయోటిక్ ప్రయోజనాలు తగ్గిపోయి. బరువు పెరగడానికి కారణమవుతుంది. పెరుగులో ఉప్పు కలపడం కూడా జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది.

వాడకం - నిల్వ

పెరుగును ఎప్పుడూ వేడి చేయకూడదు. వేడి చేస్తే అందులో ఉండే ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా నశించిపోతుంది. పాత లేదా బాగా పుల్లగా ఉండే పెరుగును తినడం వల్ల గ్యాస్, అజీర్ణం వంటి కడుపు సమస్యలు వస్తాయి. ఫ్రిజ్ నుండి తీసిన వెంటనే చల్లని పెరుగు తినడం కూడా మంచిది కాదు. ఇది గొంతు నొప్పిని పెంచుతుంది.

పాత్రలు - ఆరోగ్యం

అల్యూమినియం లేదా రాగి వంటి లోహపు పాత్రలలో పెరుగు తినడం మానుకోవాలి. ఎందుకంటే పెరుగులోని ఆమ్ల స్వభావం వల్ల హానికరమైన రసాయన ప్రతిచర్య ఏర్పడవచ్చు. అలాగే మీకు విరేచనాలు, వాంతులు లేదా కడుపులో చికాకు ఉన్నప్పుడు పెరుగు తినడం పూర్తిగా మానుకోవాలి. ఎందుకంటే ఇది పరిస్థితిని మరింత దిగజార్చే అవకాశం ఉంది.



## ఉదయాన్నే బ్రెడ్ లాగిస్తున్నారా?

ఎంత సంపాదించినా.. ఎంత బంగారం ఉన్నా.. ఎన్ని బంగళాలు ఉన్నా.. ఎంత మంది మన చుట్టూ ఉన్నా.. ఉండాల్సింది ఆరోగ్యం. అందుకే పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారు.. ఆరోగ్యమే మహాభాగ్యం అని. కరోనా కోరల్లో నుంచి బయటపడిన నాటి నుంచి 90 శాతం మందికి ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగిందనే చెప్పాలి. కరోనా అంటే ఏంటో తెలియక ముందు ఎప్పుడు పడితే అప్పుడు ఏది పడితే అది తినేవాళు కూడా కరోనా తర్వాత ఆహార పరిమితుల్ని తు.చ. తప్పకుండా పాటిస్తున్నారు.

బిజీ లైఫ్‌లో ఉదయం టిఫిన్ అంటే చాలామందికి వైట్ బ్రెడ్?తో శాండ్‌విచ్ లేదా టోస్ట్. ఇది తిని బ్రేక్ ఫాస్ట్ త్వరగా పూర్తి చేసేస్తారు. రుచికరంగా ఉన్నా, ఈ తెల్ల బ్రెడ్ ఆరోగ్యానికి పెద్ద శత్రువు అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మైదా (రిఫైండ్ ఫ్లోర్)తో తయారయ్యే వైట్ బ్రెడ్‌లో ఫైబర్ శూన్యం, పోషకాలు దాదాపు ఉండవు. ఈ బ్రెడ్ తినగానే శరీరంలో చక్కెర స్థాయిలు ఆకాశానికి ఎగిరిపడతాయి. తాత్కాలికంగా శక్తి వచ్చినట్టు అనిపించినా, ఇన్సులిన్ త్వరగా స్పందించి షుగర్ లెవెల్ పడిపోతుంది. ఫలితంగా రెండే గంటల్లో అలసట, ఏకాగ్రత లోపం వచ్చేస్తాయి. రెగ్యులర్‌గా తినడం వల్ల టైప్-2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. వీటిలో ఫైబర్ లేకపోవడంతో జీర్ణవ్యవస్థ వేగంగా పనిచేస్తుంది. దీంతో మళ్లీ త్వరగా ఆకలి వేస్తుంది. ఉదయం తిన్నా మధ్యాహ్నం లంచ్‌కు ముందుగానే స్నాక్స్ మీద పడతారు. ఇది బరువు పెరగడానికి, ముఖ్యంగా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడానికి కారణమవుతుంది. డయాబెటిస్‌తో పాటు చెడు కొలెస్ట్రాల్ , ట్రైగ్లిజరైడ్స్ పెరిగి గుండె జబ్బులు, మంట సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువవుతుంది.

అంతేకాదు, ఈ బ్రెడ్‌లో ఫైబర్ లేకపోవడంతో మలబద్ధకం, ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి జీర్ణ సమస్యలు మొదలవుతాయి. వ్యాయామం చేయని వారికి ఈ హాని మరింత ఎక్కువ. వైట్ బ్రెడ్‌ను పూర్తిగా మానేయడం కష్టమైతే, బ్రౌన్ బ్రెడ్, మల్టీ గ్రెయిన్ బ్రెడ్ తినడానికి మొగ్గు చూపాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో కలిపి తింటే మంచిది. రోజూ ఎక్కువ నీరు తాగండి. మన ఆరోగ్యాన్ని మనమే కదా కాపాడుకోవాలి.

పైన పేర్కొన్న అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే జారీ చేయబడినవి.. వీటిని మేం ధృవీకరించలేదు.. వీటిపై మీకు సందేహాలు ఉంటే వైద్యులను సంప్రదించండి.

## ఫోకస్ అంతా ఆ బుడ్డోడిపైనే..

రాజస్థాన్ రాయల్స్ తమ టైటిల్ సంఖ్యను రెట్టింపు చేసుకోవడానికి 2025లో కూడా వేచి ఉంది. సంజు సామ్సన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ జట్టు నిరాశపరిచే సీజన్‌తో 2025ను ముగించింది. చెత్త నికర రన్ రేట్‌తో దిగువ నుంచి రెండవ స్థానంలో నిలిచింది. అయితే, ఈ ఏడాది సంజూ శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వెళ్లడంతో కొత్త కెప్టెన్‌తో బరిలోకి దిగనుంది.గత సంవత్సరం రాజస్థాన్ ప్రధాన ఆందోళన ఏమిటంటే బ్యాటర్ల ఫాం. ధ్రువ్ జురెల్, షిమ్రాన్ హెట్మెయర్ %==%కి అనుకూలంగా ఉండాల్సిన మ్యాచ్‌లను ముగించడంలో నిరంతరం విఫలమయ్యారు. జోఫ్రా ఆర్చర్ మినహా మొత్తం బౌలింగ్ యూనిట్ కూడా బలహీనంగా కనిపించింది. శ్రీలంక స్పిన్ ద్వయం వనిందు హసరంగా, మహీష్ తీక్షణ ప్రభావం చూపలేకపోయారు.

గత సంవత్సరం ఐపీఎల్ కు ఆర్ఆర్ గొప్ప ఆవిష్కరణను అందించింది: వైభవ్ సూర్యవంశీ. ఈ 14 ఏళ్ల బాలుడు ఇప్పుడు ఈ సీజన్ లో ఆర్ఆర్ బ్యాటింగ్ లైనప్ లో కీలక పాత్ర పోషించనున్నాడు.నిలుపుకున్న ఆటగాళ్ల జాబితా: యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, షిమ్రోన్ హెట్మెయర్, శుభమ్ దూబే, యుధ్వీర్ సింగ్ చరక్, జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మ, క్వేనా మఫాకా, నాండ్రే బర్గర్, లువాన్ ప్రీటోరియస్‌డ్రే.

రాజస్థాన్ రాయల్స్ ఆటగాళ్ల ట్రేడింగ్: రవీంద్ర జడేజా (రూ. 14 కోట్లు), సామ్ కుర్రాన్ (రూ. 2.4 కోట్లు), డోనోవన్ ఫెర్రీరా (రూ. 1 కోటి) వరుసగా చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి ట్రేడ్ అయ్యారు. సంజు సామ్సన్ (రూ. 18 కోట్లు), నితీష్ రాణా (రూ. 4.2 కోట్లు) వరుసగా కి ట్రేడ్ అయ్యారు.

రాజస్థాన్ రాయల్స్ విడుదల చేసిన ఆటగాళ్లు:వనిందు హసరంగా, మహేశ్ తీక్షణ, ఫజల్‌హక్ ఫరూకీ, ఆకాష్ మధ్వల్, కుమార్ కార్తికేయ, కునాల్ రాథోడ్, అశోక్ శర్మ.




## కప్పు ముఖ్యం బిగిలే' అంటున్న హర్మన్‌ప్రీత్ కౌర్

భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, తమిళ స్టార్ హీరో విజయ్ డైలాగ్‌తో అభిమానులను అలరించారు. చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె చెప్పిన 'కప్పు ముఖ్యం బిగిలే' అనే డైలాగ్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.ఇటీవల భారత మహిళల జట్టు ప్రపంచకప్‌ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విజయాన్ని పురస్కరించుకుని చెన్నైలో ఓ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హర్మన్‌ప్రీత్ కౌర్ ప్రసంగిస్తూ, విజయ్-అట్లీ కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'బిగిల్'లోని ఫేమస్ డైలాగ్‌ను ప్రస్తావించారు.'కప్పు ముఖ్యం బిగిలే' అని ఆమె అనగానే సభ మొత్తం చప్పట్లు, కేరింతలతో మారుమోగింది. రాబోయే టోర్నమెంట్లలో విజయం సాధించడం తమకు ఎంత ముఖ్యమో సరదాగా చెప్పేందుకే ఈ డైలాగ్ వాడినట్లు ఆమె తెలిపారు. ఈ సరదా సంఘటనతో ఆమె స్థానిక అభిమానులకు మరింత దగ్గరయ్యారు. ప్రస్తుతం ఈ వీడియో క్లిప్ నెట్టింట చక్కర్లు కొడుతోంది.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..